


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

సోమవారం 15 సెప్టెంబర్ 2025

పేజీలు 10


# ప్రభుత్వ ఉద్యోగాల పేరుతో నిరుద్యోగులకు కుచ్చుటోపీ!




నాపేరు విలేకర్లకు చెబితే..
నిన్ను నరికి చంపుతా...
ప్రభుత్వ ఉద్యోగి మిరియాల
యుగంధర్.. నిరుద్యోగికి బెదిరింపు కాల్..


4లో..


ఐరాల,(మేజర్ న్యూస్)

2020 నుంచి 2024 సంవత్సరం వరకు 4 సంవత్సరాలు పాటు బిఎస్సి నర్సింగ్ చేసిన నిరుద్యోగులను గుర్తించి వారి వివరాలు సేకరించి ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదలైంది అంటే నోటిఫికేషన్ చూపించి అప్పటి డియంఅండ్‌హెచ్‌ఓ పేర్లు చెప్పి నిరుద్యోగులు నుంచి సోమలకు చెందిన కౌశిక్ చిన్నా అనేవ్యక్తి సుమారు 5 కోట్లు రూపాయలు వసూళ్ళు చేసినట్లు తెలుస్తోంది. చిత్తూరు, తిరుపతి అన్నయ్య వంటి జిల్లాలో వైద్య ఆరోగ్య శాఖలో ఏఎన్ఎం. జిఎన్ఎం, బిఎస్సి నర్సింగ్ వంటి పోస్టులు ఇప్పిస్తానని నమ్మించి మదనపల్లి, పీలేరు, సోమల, సదుం, తిరుపతి, చిత్తూరు వంటి ప్రాంతాలలో సుమారు 500 మంది నిరుద్యోగులను గుర్తించి ఒక్కొక్క నిరుద్యోగి నుంచి ఒక లక్ష రూపాయలు మొత్తం 5కోట్లు రూపాయలు వరకు వసూళ్ళుచేసుకొని నిరుద్యోగులకు శఠగోపం పెట్టినట్లు సమాచారం.

- సోమల పోలీసు స్టేషన్‌లో బాధితులు ఫిర్యాదు
- పోలీసుల ద్వారా డబ్బులు రికవరీ
- చిత్తూరు, తిరుపతి,అన్నమయ్య, జిల్లాలో నిరుద్యోగులు నుంచి వసూళ్ళు
- సోమలకు చెందిన కౌశిక్ చిన్న వసూళ్ళు రాజాగా గుర్తింపు
- ప్రభుత్వ ఉద్యోగాలు పేరుతో డబ్బులు వసూళ్ళు చేసింది వాస్తవమే..

వసూళ్ల రాజు కౌశిక్ చిన్నా



## శ్రీవారి సేవలో లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా

**తిరుమల, మేజర్ న్యూస్:** కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా దర్శించుకున్నారు. ఆదివారం ఉదయం విఐపి విరామ సమయంలో ఏపీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణం రాజుతో కలసి స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. ముందుగా ఆలయ మహాద్వారం వద్ద చేసుకున్న లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాకు ఆలయ అధికారులు, ఆలయ అర్చకులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శన అనంతరం ఆలయ రంగనాయకుల మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనం అందించగా టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి ఓం బిర్లాను పట్టువస్త్రంతో సత్కరించారు. చైర్మన్ బీఆర్ నాయుడు స్వామి వారి తీర్థప్రసాదాలు, స్వామి వారి చిత్రపటం అందజేశారు.



## నేడు కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక



2 లో


జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్




5 లో


## 2047 నాటికి వికసిత్ భారత్ దృష్టికోణానికి మహిళలే పునాది



- మన కుమార్తెలు విద్యావంతులు, స్వావలంబులు కానంతవరకు భారత్ సమగ్రంగా అభివృద్ధి చెందిన దేశంగా మారదు
- నారీ శక్తి వందన్ చట్టం కేవలం ప్రాతినిధ్యం కోసం కాదు, ప్రజాస్వామ్యంలో మహిళలకు సరైన స్థానం కల్పించే చారిత్రక అడుగు
- లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా




4 లో


## మహిళా సాధికారత జాతీయ సదస్సులో భాగంగా చంద్రగిరి కోటలో అతిథులకు ఆతిథ్యం



## తిరుపతి జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయం

24 గంటలు అందుబాటులో ఉంటాం
సైబర్ నేరాలపై అవగాహన, మహిళల రక్షణకు పెద్ద పీట
డ్రగ్స్ ఫ్రీ తిరుపతిగా మార్చేందుకు కృషి
తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు


2లో..




## నేడు కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

### ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి.. జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్:** నేడు సోమవారం జిల్లా కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ఉదయ 15. వ తేదీన ఉదయం 9 .30గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు మండల,డివిజనల్ స్థాయిలో కూడా నిర్వహిస్తామని కలెక్టర్ అన్నారు.అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్ వెబ్సైట్ నందు కూడా వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చునని, అలాగే వారి యొక్క అర్జీల నమోదు మరియు నమోదైన అర్జీల గురించి వాటి యొక్క స్థితి దానికి సంబంధించి ఇన్ఫర్మేషన్ ఏమన్నా తెలుసుకోవాలి అన్నప్పుడు 1100 కి నేరుగా కాల్ చేయవచ్చని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## నేడు పిజిఆర్ఎస్ రద్దు

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు కొరకు ప్రవేశపెట్టిన ప్రతి సోమవారం జరగవలసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక నేడు మండలంలోని రెవిన్యూ కార్యాలయంలో రద్దు చేయడం జరిగిందని స్థానిక తహసీల్దార్ సి. హెచ్ హరికృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మహిళా సాధికారత పై పార్లమెంట్ /అసెంబ్లీ కమిటీల జాతీయ సదస్సు నేడు తిరుపతిలో జరగనున్న నేపథ్యంలో మండల అధికారులు ఎవరూ అందుబాటులో ఉండరని తెలియచేసారు. మండలంలోని ప్రజలు ఈ విషయాన్ని తెలుసుకొని సహకరించగలరని తెలిపారు.

## ఆర్‌కే విమలకు బెస్ట్ టీచర్ అవార్డు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** బైరాగిపట్టెడలోని వీక్షాది స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు ఆర్‌కే విమల అప్పుస్మా బెస్ట్ టీచర్ అవార్డు లభించింది. అలాగే ఆర్‌కే గ్రూప్ ఆఫ్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ చైర్మన్ డాక్టర్ ఆర్‌కే రెడ్డికి బెస్ట్ కరస్పాండెంట్ అవార్డు లభించింది. చిగురువాడ ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ లో ఆదివారం జరిగిన కార్యక్రమంలో చంద్రగిరి ఎమ్మెల్యే పులవర్తి నాని, చిత్తూరు ఎంపీ దగ్గుమల్ల ప్రసాద్, పుత్తలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ మురళీ మోహన్, ఎమ్మెల్సీ రామచంద్ర రెడ్డి, డీఈఓ కెవిఎన్ కుమార్, అప్పుస్మా స్టేట్ ప్రెసిడెంట్ తులసి విష్ణు ప్రసాద్, జోనల్-4 ప్రెసిడెంట్ డాక్టర్ విశ్వనాథ్ రెడ్డి సమక్షంలో ఈ అవార్డులు అందజేశారు. వందలాది విద్యార్థులకు ఉన్నత విద్యను బోధించడం, అలాగే అబాకస్ ద్వారా విద్యను పిల్లలకు బోధించడం వల్ల తమకు ఈ గౌరవం లభించిందని డాక్టర్ ఆర్‌కే రెడ్డి ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నలంద స్కూల్ కరస్పాండెంట్ ఓ.వెంకటరమణ రెడ్డి, గేట్ కళాశాల చైర్మన్ డాక్టర్ టి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



## తిరుపతి జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణే మా ధ్యేయం

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్ :** తిరుపతి జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణే పోలీసుల ధ్యేయమని తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బారాయుడు తెలియజేశారు. ఆదివారం మొదట తిరుమల లో శ్రీవారిని దర్శించుకున్న అనంతరం ఎస్పీ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ లా అండ్ ఆర్డర్ పటిష్టంగా ఉంచడమే పోలీసుల ధ్యేయమని, 24 గంటల పాటు అందుబాటులో ఉండి ప్రజలకు సేవలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. జిల్లా ప్రజలు సమస్యలు ఉంటే నేరుగా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని, పోలీస్ శాఖకు సహకరించాలన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ అమలు చేయడంతో పాటు చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారి పట్ల అత్యంత కఠినంగా ఉంటామన్నారు. విజిబుల్ పోలీసింగ్ ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు. దేశంలోని అన్ని ప్రాంతాల నుండే కాకుండా ప్రపంచంలోని అన్ని దేశాల నుండి శ్రీవారిని దర్శించుకునేందుకు ప్రతినిత్యం వేలాది సంఖ్యలో భక్తులు వస్తారని, వారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా పోలీస్ శాఖ చర్యలు చేపడుతుందన్నారు.

**మహిళల రక్షణకు పెద్దపీట**

జిల్లాలో మహిళల రక్షణ కోసం పటిష్టమైన చర్యలు చేపడతాం. మహిళలు బాలికల పట్ల జరుగుతున్న నేరాల నియంత్రణకు కృషి చేస్తాం. షీ టీం వ్యవస్థను బలోపేతం చేసి మహిళల పట్ల విద్యార్థినుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించే వారి పట్ల అత్యంత కఠినంగా వ్యవహరించడంతోపాటు చట్టపరంగా చర్యలు తీసుకుంటాం.

**సైబర్ నేరాలపై అవగాహన**

రోజురోజుకు సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయని వాటి బారిన పడకుండా ఉండేందుకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు నిర్వహిస్తాం. ప్రజలు సైబర్ నేరగాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, బ్యాంకు వివరాలు, ఓటీపీలు అపరిచిత వ్యక్తులకు ఎట్టి పరిస్థితుల్లో చెప్పరాదన్నారు.

**డ్రగ్స్ ఫ్రీ తిరుపతిగా మార్చేందుకు కృషి**

తిరుపతి నగరం తో పాటు జిల్లా పరిధిలో డ్రగ్స్ పూర్తిగా నిర్మూలించి డ్రగ్స్ ఫ్రీ తిరుపతిగా మార్చేందుకు పటిష్టమైన చర్యలు తీసుకుంటాం. అందుకోసం ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తున్నాం. గంజాయి రవాణాతోపాటు విక్రయించినా, వినియోగించినాచట్టపరమైన చర్యలు తీసుకుంటాం.






## శ్రీవారి సేవలో పలువురు ప్రముఖులు

**తిరుమల, మేజర్ న్యూస్:** తిరుమల శ్రీవారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. ఆదివారం ఉదయం విఐపి విరామం సమయంలో మాజీ మంత్రి పరిటాల సునీత., మహారాష్ట్ర ఎంపీ రోహిణి, ఎంపీ సుధా నారాయణ మూర్తి., మాజీ గవర్నర్ తమిళసై సౌందర రాజన్, బిజెపి ఎంపీ పురందేశ్వరి, తమిళనాడు మంత్రి గాంధిలు వేర్వేరుగా కుటుంబ సభ్యులతో కలసి స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకు న్నారు. దర్శన అనంతరం ఆలయ రంగ నాయకుల మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు.

### శ్రీవారి సేవలో పలువురు ఏపీ మహిళా మంత్రులు



**తిరుమల, మేజర్‌న్యూస్:** శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ఏపీ మహిళా మంత్రులు దర్శించుకున్నారు. ఆదివారం ఉదయం విఐపి విరామ సమయంలో ఏపీ మహిళా మంత్రులు అనిత, సవిత, సంధ్యారాణిలు వేర్వేరుగా కుటుంబ సభ్యులతో కలసి స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం ఆలయ రంగనాయకుల మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు.

### సెప్టెంబర్ 16న తిరుమల ఆలయంలో

## కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

- అష్టదళ పాదపద్మారాధన, వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు
- సెప్టెంబర్ 15న వీఐపీ బ్రేక్ దర్శనాల సిఫార్సు లేఖలు స్వీకరించబడవు

**తిరుమల, మేజర్ న్యూస్:** తిరుమలలో శ్రీ వెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు సెప్టెంబర్ 24 నుండి అక్టోబర్ 02వ తేది వరకు జరగనున్న నేపథ్యంలో సెప్టెంబర్ 16న శ్రీవారి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించనున్నారు. ఆ రోజు అష్టదళ పాద పద్మారాధన సేవను టీటీడీ రద్దు చేసింది.

**ప్రాముఖ్యత..**

తమిళంలో, కోయిల్ అంటే 'పవిత్ర పుణ్యక్షేత్రం', ఆళ్వార్ అంటే "భక్తుడు", తిరు అంటే "శ్రేష్ఠం, మంజనం అంటే "స్నానం". కోయిల్ ఆల్వార్ తిరుమంజనం అంటే గర్భగుడి మరియు ఆలయ ప్రాంగణాన్ని భక్తులు శుద్ధి చేసే కార్యక్రమం అని అర్థం. ఈ శుద్ధి జరుగుతున్న సమయంలో శ్రీవారి ప్రధాన మూర్తిని ఒక తెల్లని వస్త్రంతో కప్పి ఉంచుతారు. అన్ని దేవతా మూర్తులను మరియు ఇతర వస్తువులను గర్భగుడి నుండి బయటికి తెచ్చి, కర్పూరం, గంధం, కుంకుమ, పసుపు, కిచ్చిలి గడ్డ మొదలైన వాటితో కూడిన "పరిమళం" అనే సుగంధ మిశ్రమంతో శుభ్రం చేస్తారు. ఈ మొత్తం కార్యాచరణ ఉదయం 6 నుండి ఉదయం 10 గంటల వరకు ఒక మహా యజ్ఞం లా జరుగుతుంది. తర్వాత ప్రధాన దేవతపై ఉన్న వస్త్రాన్ని తొలగించి, లోపల ఇతర పరివార దేవతలు, దీపం మరియు పూజ వస్తువులను మరల లోనికి తీసుకొస్తారు . అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు, నైవేద్యం సమర్పిస్తారు. ఈ యావత్ కార్యక్రమం ఆగమ శాస్త్రం ప్రకారం నిర్వహించబడుతుంది. కాగా సంవత్సరానికి నాలుగు సార్లు ఈ వైదిక కార్యక్రమం నిర్వహిస్తారు. ఉగాది, ఆణివార ఆస్థానం, వైకుంఠ ఏకాదశి మరియు వార్షిక బ్రహ్మోత్సవాలు ముందు వచ్చే మంగళవారం నాడు ఈ వేడుకను నిర్వహించడం ఆనవాయితీ.

**సెప్టెంబర్ 16న వీఐపీ బ్రేక్ దర్శనం రద్దు....**

టీటీడీ సెప్టెంబర్ 16న వీఐపీ బ్రేక్ దర్శనాలను (ప్రోటోకాల్ ప్రముఖులకు మినహా) రద్దు చేసింది. కావున సెప్టెంబర్ 15న ఎటువంటి సిఫార్సు లేఖలు స్వీకరించబడవు. భక్తులు ఈ విషయాన్ని గమనించి టీటీడీకి సహకరించవలసిందిగా విజ్ఞప్తి చేయడమైనది.

### వాతావరణం అనుకూలంగా లేనందున

## సీఎం తిరుపతి పర్యటన రద్దు

**తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్:** తిరుపతిలోని స్థానిక రాహుల్ కన్వెన్షన్ సెంటర్లో నిర్వహిస్తున్న జాతీయ "మహిళా సాధికారతపై పార్లమెంటు శాసనసభ కమిటీల జాతీయ సదస్సులో పాల్గొనడం కోసం ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదివారం తిరుపతి కి రావాల్సి ఉంది. అయితే చివరి నిమిషంలో చంద్రబాబు తిరుపతి పర్యటన రద్దయింది. వాతావరణం అనుకూలంగా లేకపోవడం వల్ల చంద్రబాబు పర్యటన రద్దయినట్లు అధికారులు తెలిపారు. అమరావతి-తిరుపతి మధ్య ఆకాశంలో దట్టమైన మేఘాలు అలముకొని ఉండటంతో ఏవియేషన్ అధికారులు చంద్రబాబు పర్యటనకు క్లియరెన్స్ ఇవ్వలేదు. దీంతో ఆయన ఆదివారం రాలేక పోయారని అధికారులు తెలిపారు.

## ఉచిత కంటి వైద్య శిబిరానికి విశిష్ట స్పందన

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని బి.ఎం.ఎస్ క్లబ్‌లో లయన్స్ క్లబ్ అధ్యక్షులు బాలసుబ్రమణ్యం అధ్యక్షతన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ శిబిరానికి 123 మంది కంటి జబ్బులు కలిగిన వారు హాజరై చికిత్సలు చేసుకున్నారు. చికిత్స పరీక్షలు అనంతరం 16 మంది ని కంటి ఆపరేషన్లకు ఎంపిక చేశారు. ఆపరేషన్లు ఉచితంగా చేసి, కంటి అద్దాలు కూడ ఉచితంగా ఇవ్వనున్నట్లు బాలసుబ్రమణ్యం తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిదులు రఘునాథరెడ్డి, కేశవరెడ్డి, వరదారెడ్డి, బాలాజి తదితరులు పాల్గొన్నారు.



# వైసీపీ నుండి టిడిపిలోకి చేరిక



**కుప్పం,మేజర్ న్యూస్:** కుప్పం మండల పరిధిలోని గరిగచినేపల్లి పంచాయతిలో జరిగిన పంచాయతీ సమన్వయ కమిటి సమావేశంలో ఎమ్మెల్సీ కంచర్లశ్రీకాంత్, పార్టీ ఇన్చార్జి పి.ఎస్.మునిరత్నం, ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు, మండల పార్టీ అధ్యక్షులు ప్రేమకుమార్ లు పాల్గొన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయకత్వంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు చేరుతున్న సంక్షేమ పథకాలు చూసి వైసీపీ అభిమానులు కూడా టిడిపి వైపు ఆకర్షితులవుతున్నారు. ఈ నేపథ్యంలో కుప్పం మండలం గరిగచీనేపల్లి గ్రామం హరిజనవాడకు చెందిన వైసీపీకి చెందిన 12 మంది యువకులు టిడిపిలో చేరారు. కుప్పం ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ ఆర్టీసీ ఉపాధ్యక్షుడు పిఎస్ మునిరత్నం, కేపిఎం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ మరియు టిడిపి విస్తరణ విభాగ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ సురేష్ బాబు వీరికి పసుపు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు ప్రేమ్ కుమార్, పట్టణ టిడిపి అధ్యక్షుడు రాజకుమార్, రేస్కో అధ్యక్షుడు ప్రతాప్, విస్తరణ విభాగ కమిటీ సభ్యులు, 11వ క్లస్టర్ ఇంచార్జి కన్నన్, కడ సలహా మండలి సభ్యుడు రామచంద్ర, స్థానిక క్లస్టర్ ఇంచార్జి హైదర్, యూనిట్ ఇన్చార్జి చంద్రన్, గ్రామ పార్టీ అధ్యక్షుడు నరసింహన్, బూత్ ఇన్చార్జి పాండియన్, తిరుపతి, కో ఇన్చార్జి శశి, ఆర్ముగం, ఎస్సీ సెల్ అధ్యక్షుడు బంగారం, యువజన అధ్యక్షుడు ప్రదీప్, మాజీ ఎంపీటీసీ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. వైసీపీ నుండి టిడిపిలో చేరిన వారిలో వైసీపీ యువజన అధ్యక్షుడు మురుగన్, వాలంటీర్ పెరితంబి, మరో పదిమంది యువకులు ఉన్నారు.

# వేమారెడ్డికి సంఘీభావం తెలిపిన వైసిపి నాయకులు



**చిల్లకూరు మేజర్ న్యూస్** చిల్లకూరు మండలం మోమిడి గ్రామంలో వైసిపి నాయకులు వేమారెడ్డి కుమారస్వామి రెడ్డిని ఆదివారం పలువురు వై.సి.పి నాయకులు కలిసి సంఘీభావం తెలిపారు. ఇటీవల మోమిడి గ్రామంలో జరిగిన ఘర్షణకి సంబంధించిన కేసులో కుమారస్వామి రెడ్డి జైలుకి వెళ్లివచ్చిన విషయం తెల్సిందే. కాగా అసలు సంభంధం లేని విషయంలో అన్యాయంగా కుమారస్వామి రెడ్డిని ఆయన తల్లి శరదమ్మను ఇరికించారని ఎద్దేవా చేశారు. మాజీమంత్రి కాకణి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ చిల్లకూరు ఎస్ఐ తెలుగుదేశం పార్టీ ఏజంటుగా పనిచేస్తున్నారని, పరిస్థితులు అర్థం చేసుకోకుండా ఇష్టం వచ్చినట్లు ప్రవర్తిస్తున్నారని అన్నారు. ప్రభుత్వాలు ఎప్పుడూ ఒకటే ఉండవని, అన్యాయంగా ప్రవర్తించి మీ మీదకి తెచ్చుకోవద్దని ఈ విషయాన్ని అధికారులు అందరూ కూడా తెలుసుకోవాలని తెలిపారు. వై.సి.పి నాయకులకు గాని, కార్యకర్తలకు గాని ఎటువంటి ఇబ్బందులు వచ్చిన ఎప్పుడూ అందుబాటులో ఉంటానని తెలియజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ప్రసన్న కుమార్ రెడ్డి, కిలివేటి సంజీవయ్య, ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి, మెరిగ మురళీధర్, మండల కన్వీనర్ మధుసూదన్‌రెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు లలితా రెడ్డి, ఓడూరు శారద, పోలూరు మాధవి, సనత్ రెడ్డి, నందవరం సుబ్బారావు, నక్కా రాజేష్, మనోజ్ రెడ్డి, చెంగయ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



### సేవా పక్షోత్సవాల కార్యక్రమాలను

# జయప్రదం చేయాలి

**గూడూరు, మేజర్‌న్యూస్** దేశ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని సెప్టెంబర్ 17 నుండి అడిక్టోబర్ 2 తేదీ వరకు జరుపుకునే సేవా పక్షోత్సవాల కార్యక్రమాలను బిజెపి శ్రేణులు నాయకులు జయప్రదం చేయాలని గూడూరు అర్బన్ మండలం బిజెపి అధ్యక్షులు కె దయాకర్ పిలుపునిచ్చారు. ఆదివారం గూడూరు అర్బన్ మండల బిజెపి కార్యాలయం నందు అర్బన్ మండల కార్యశాల సమావేశాన్ని అర్బన్ మండల అధ్యక్షులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా దయాకర్ మాట్లాడుతూ మోడీ 75 సంవత్సరాలను పురస్కరించుకొని నిర్వహించే సేవా పక్షోత్సవాల్లో భాగంగా రక్తదానం చేయడం, నమోదు చేయించుకోవడం, ప్రతిజ్ఞ చేయాలన్నారు. అదే విధంగా స్వచ్ఛభారత్ కార్యక్రమాలు అర్బన్ పరిధిలో నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్, సీనియర్ బిజెపి నాయకులు ఆరికట్ల బాలకృష్ణ నాయుడు నగర ఉపాధ్యక్షులు ఐ సురేష్ బాబు, గుంజి శ్రీనివాసరావు, నీలి ధనంజయ,నగర ప్రధాన కార్యదర్శులు. పి బాలకృష్ణ గౌడ్. ఎం రవీంద్రబాబు, కోశాధికారి నిరంజన్ , జిల్లా ఎస్టి ఎస్సి అట్రాసిటీ మాజీ అధ్యక్షులు దాసరి వెంకటేశ్వర్లు, వినీష్ యాదవ్, నగర యువమోర్చ నాయకులు సిహెచ్ శివ, సిహెచ్ మస్తాన్, సిహెచ్ దినేష్, ఎస్కే కరిముల్లా, వై కృష్ణ, కే వంశీ. నగర బిజెపి సీనియర్ నాయకులు ఎన్ సత్య రెడ్డి, దట్టం మధు, ఎస్ వాసు నాయుడు, బిజెపి కార్యకర్తలు అక్బర్ బాషా, తూపిల లక్ష్మి, తూపిలి రమేష్. రమేష్ యాదవ్, అల్లా బక్షు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారత సదస్సులో ప్రజా ప్రతినిధులు



**గూడూరు, మేజర్‌న్యూస్** జాతీయ మహిళా సదస్సులో భాగంగా తిరుపతి జరిగిన సదస్సులో ఎంఎ ల్ఏ డాక్టర్ పాశిం సునీల్ కుమార్, ఎంఎల్‌సి బల్లి కళ్యాణ్‌చక్రవర్తిలు పాల్గొన్నారు. ఆదివారం ఉదయం జరిగిన సదస్సు సందర్భంగా లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్ నారాయణ్ సింగ్, శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, శాసనసభ డిప్యూటీ స్పీకర్ కనుమూరు రఘురామ కృష్ణంరాజు, పార్లమెంటరీ మహిళా కమిటీ చైర్‌పర్సన్ దగ్గుపాటి పురందేశ్వరి, ఆర్థిక శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవులు, వివిధ రాష్ట్రాల మహిళా ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, తిరుపతి, చిత్తూరు జిల్లా ప్రజాప్రతినిధులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనవ్యవస్థ అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## వాహనాలను తనిఖీ చేస్తున్న వెహికల్ ఇన్స్పెక్టర్లు



**చిల్లకూరు, మేజర్‌న్యూస్** సాధారణ తనిఖీలలో భాగంగా వాహనాలు తనిఖీ చేసి కేసులు నమోదు చేసినట్లు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు శాంతి, ప్రభాకర్ లు తెలియజేశా రు. రోడ్డు భద్రత విషయాన్ని ప్రధానంగా దృష్టిలో పెట్టుకొని డ్రైవర్లకు అవగాహన కల్పించామని తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తనిఖీలలో సుమారు 18 కేసులు నమోదుచేసినట్లు తెలిపారు. సాధారణ తనికిలలో భాగంగా ఇంకా ఈ తనిఖీలలో నరేశ్, శ్యామ్, సుధీర్ తదితరులు పాల్గొన్నారు. హెూంగార్డులు నరేష్ శ్యాము సుధీర్ సిబ్బంది పాల్గొన్నారు.

## చిన్నారులకు క్రీడా పోటీలు



**నాయుడుపేట, మేజర్ న్యూస్** చిన్నారులకు ఆదివారం నాయుడుపేట పట్టణంలోని జిల్లా పరిషత్ బారులో ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో చిన్నారులకు క్రీడా పోటీలు ప్రారంభించారు.నాయుడుపేట పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానం నుండి నాయుడుపేట స్పోర్ట్స్ ఫౌండేషన్ (ఎన్ ఎస్ ఎఫ్) ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం మార్తాన్ రన్ నిర్వహించబడింది. చిన్నారులలో ఆరోగ్య సంరక్షణ, క్రీడా స్ఫూర్తిని పెంపొందించే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. నాయుడుపేట స్పోర్ట్స్ ఫౌండేషన్ ప్రతినిధులు ఈ మార్తాన్ రన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. వివిధ వయసుల వారికి వేర్వేరు విభాగాలుగా ఈ పోటీలను నిర్వహించారు. చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని, పోటాపోటీగా పరుగులు తీశారు. పెద్ద సంఖ్యలో చిన్నారులు పాల్గొనడంతో క్రీడా మైదానం కళకళలాడింది. విజేతలకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## కారణి పోలేరమ్మ తల్లికి పొంగళ్ళు



**కండ్రిగ మేజర్ న్యూస్:** బుచ్చినాయుడు కండ్రిగ మండలం కారణి గ్రామ దేవత శ్రీ పోలేరమ్మ కు ఆదివారం పొంగళ్ళు పొంగించి నైవేద్యం సమర్పించారు. గ్రామ పెద్దల ఆధ్వర్యంలో అమ్మవారికి పూజలు నిర్వహించి పొంగళ్ళు పొంగించి నైవేద్యం సమర్పించారు. అమ్మవారికి ప్రత్యేక అలంకరణ లు చేశారు. బాణా సంచా పేల్చి వైభవంగా గ్రామస్తులు జాతర నిర్వహించారు. రాత్రి అమ్మవారి ఉత్సవ మూర్తిని పుర విహారం అంగరంగ వైభవంగా నిర్వహించారు.

# కలర్ షైన్ పరిశ్రమపై చర్యలు తీసుకోవాలి..సి.ఐ.టి.యు




**గూడూరు మేజర్‌న్యూస్** మండల పరిధిలోని తుంగ పాలెం లో ఉన్న కలర్ షైన్ పరిశ్రమలో అవకతవకలు జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. శనివారం జరిగిన ప్రమాదంలో కార్మికులను పొట్టన పెట్టుకున్నట్లు ఆరోపించారు. పరిశ్రమ ఎటువంటి భద్రతా ప్రమాణాలు పాటించడం లేదని ఆరోపించారు. కార్మికుల భద్రతపై పరిశ్రమ యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నా అధికారులు పట్టించు కోవడం లేదని ఆరోపించారు. పేలుడు ఘటనలో మృతి చెందిన క్షతగాత్రులైన వారికి వెంటనే పరిశ్రమ యాజమాన్యం న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించడం జరిగింది. నాయకులు మాట్లాడుతూ కలర్ షైన్ పరిశ్రమలో కార్మికులు పనిచేస్తుండగా ప్రధాన లోపాలను, గుర్తించకపోవడం వంటి కారణాలు చేత ఈ పేలుడు ఘటన సంభవించడం జరిగిందని, వెంటనే కూటమి ప్రభుత్వం ఇది పరిశ్రమ యాజమాన్యం నిర్లక్ష్య లోపం గా గుర్తించి సంబంధిత ఉన్నతాధికారుల చేత దర్యాప్తు చేయించి వెంటనే క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. మృతుని భార్యా పిల్లలు కుటుంబానికి కోటి రూపాయలు అందచేయాలని అలాగే కళ్ళు,కాళ్లు చేతులు పోగొట్టుకున్న వాళ్ళకి 50 లక్షలు 25 లక్షలు లెక్కన ఆర్థిక సహాయం అందజేయాలని వారికి గాయాలు పూర్తి అయినదాకా, హాస్పిటల్ మరియు మెడికల్ ఖర్చులు కలర్ షైన్ పరిశ్రమ యాజమాన్యం పూర్తి బాధ్యత వహించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సి.ఐ.టి.యు నాయకులు,టి. వెంకటరామిరెడ్డి, బి.వి.రమణయ్య, జోగి.శివ కుమార్, గుర్రం రమణయ్య, గండికోట మధు, ఎస్.డి.రఫీ,పుట్టా శంకరయ్య, అడపాల ప్రసాద్, ఏంబేటి చంద్రయ్య,ఆర్.శ్రీనివాసులు వెంకటేశ్వర్లు, వి.భాస్కర్ రెడ్డి,బి. చంద్రయ్య పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగాల పేరుతో నిరుద్యోగులకు కుచ్చుటోపీ!

**ఐరాల, మేజర్‌న్యూస్:** అన్నమయ్య జిల్లా సోమల కు చెందిన కౌశిక్ చిన్నాకు చిత్తూరు, అన్నమయ్య, తిరుపతి వంటి జిల్లా డిఎం అండ్ హెచ్ఓలు నాకు మంచి పరిచయాలు ఉంది వారి ద్వారా నేను వైద్య ఆరోగ్య శాఖలో ఉద్యోగాలు తీసి ఇస్తానని లక్షలు రూపాయలు వసూళ్ళు చేసుకొని 5 సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ ప్రభుత్వ ఉద్యోగాలు తీసి ఇవ్వకుండా ఈరోజు రేపు జాయినింగ్ రిపోర్టు వస్తోందని కాలం చెల్లుస్తూ వాయిదాలు వేస్తూ మోసం చేస్తున్నారు అని భాదితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సదుం, సోమల వంటిప్రాంతలకు చెందిన. ప్రభుత్వ ఉద్యోగులు పేరుతో డబ్బులు ఇచ్చి మోసకపోయిన నిరుద్యోగులు ఇటీవల సోమల పోలీసు స్టేషన్‌లో ప్రభుత్వ ఉద్యోగాల పేరుతో వసూళ్ళు చేసిన కౌశిక్ చిన్నాపై ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. భాదితులు ఫిర్యాదు మేరకు కౌశిక్ చిన్నాను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టి కొందరికి డబ్బులు రికవరీ చేసినట్లు కూడా కొందరు



బాధితులు తెలిపారు. ఉదాహరణకు చెప్పాలంటే చిత్తూరు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ నందు అప్పటిలో విధులు నిర్వహిస్తున్న ఒక సూపర్ డెంట్, ఒక క్లర్క్, కలకడ ప్రభుత్వ ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో బిఎస్సి నర్సింగ్ గ విధులు నిర్వహిస్తున్న మిరియాల యుగంధర్ అనే ప్రభుత్వ ఉద్యోగి ద్వారా కొందరు బంగారునగలు తాకట్టు పెట్టి, కొందరు 5 నుంచి 10 రూపాయలకు ప్రవేటు వడ్డీ వ్యాపారస్తులు నుంచి వడ్డీలకు అప్పులు చేసి కౌశిక్ చిన్నా కు ఇచ్చినట్లు బాధితులు వాపోయా రు. సోమలకు చెందిన కౌశిక్ చిన్నా అనే వ్యక్తిని పరిచయం చేపించి జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో బిఎస్సి నర్సింగ్ పోస్టులు తీసి ఇస్తారని డబ్బులు ఇవ్వమని తనకు చెప్పారని చిత్తూరు జిల్లా యాదమరి మండలం కొట్టాలం గ్రామానికి చెందిన బిఎస్సి నర్సింగ్ చేసిన చాలనిరుపేద కుటుంబానికి చెందిన జి.బాబు బద్రీనాథ్ అనే నిరుద్యోగి నమ్మి 2024 సెప్టెంబర్12 వతేది 12 గంటలకు 50,000 వేలురూపాయకు 49 వేలు రూపాయలు ఫోన్ పే ద్వారా మల్లి శెట్టి గురుమూర్తి బ్యాంక్ ఖాతాకు 9391102017 ఫోన్ నెంబరుకు 2024 అక్టోబర్4 వతేది 5000 రూపాయలు, మొత్తం 10,4000 రూపాయలు పంపినట్లు మేజర్ న్యూస్ కు తెలిపాడు. అయితే జిల్లా వైద్యారోగ్య శాఖలో ఒక సూపర్ డెంట్,ఒక క్లర్క్, కలకడ ప్రభుత్వ ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో బిఎస్సి నర్సింగ్‌గా విధులు నిర్వహిస్తున్న మిరియాల యుగంధర్‌లు కౌశిక్ చిన్నా ద్వారా ప్రభుత్వ ఉద్యోగాలు పేరుతో లక్షలు రూపాయలు వసూళ్ళు చేసి పంచుకున్నట్లు తెలుస్తోంది. మేజర్ న్యూస్ యుగంధర్ ను వివరణ కోరగా వెంటనే యుగంధర్ నిరోద్యోగి అయిన బాబు బద్రీనాధ్‌కు ఫోన్ చేసి ఏమి రాలంజకోడాకా నాపేరు విలేకర్లు కుజప్పుతావా నిన్ను కత్తితో నరికి సంపు తమని బెదిరించినట్లు బాధితుడు మేజర్ న్యూస్ తో కంటితడి పెట్టాడు. మేజర్ న్యూస్ ప్రభుత్వ ఉద్యోగాలు పేరుతో నిరుద్యోగులు నుంచి లక్షలు రూపాయలు వసూళ్ళు చేసిన సోమలకు చెందిన కౌశిక్ చిన్నాను వివరణ కోరగా ప్రభుత్వ ఉద్యోగాలకు పేరుతో డబ్బులు యుగంధర్ ద్వారా వసూళ్ళు చేసింది వాస్తవం వారి పేర్లు చెప్పి తే వారి డబ్బులు 15 రోజులు వడువు తీసుకొని చెల్లిస్తానని చెప్పాడు. ఏది ఏమైనా ప్పటికి ప్రభుత్వ జి ఓలు,వైద్య ఆరోగ్య శాఖలో పోస్టులు ఖాళీలు నోటిఫికేషన్ నిరుద్యోగులను నమ్మిపలికి లక్షలు రూపాయలు తీసుకొని మోసం చేసిన సోమలకు చెందిన కౌశిక్ చిన్నాపై సభందిత పోలీసుశాఖ అధికారుల సమగ్రమైన విచారణ జరిపితే మరిన్ని వాస్తవాలు వెలుగు సూచిన తరువాత తగుచర్యలు తీసుకొని తమకు డబ్బులు ఇప్పించి న్యాయం చేయాలాని పలువురు బాధితులు కోరుతున్నారు.

## డబ్బులు ఇవ్వమని నేను చెప్పలేదు

### ప్రభుత్వ ఉద్యోగి మిరియాల యుగంధర్

ప్రభుత్వ ఉద్యోగాలు పేరుతో లక్షలు వసూళ్ళుపై కలకడలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో బిఎస్సి నర్సింగ్‌గా విధులు నిర్వహిస్తున్న మిరియాల యుగంధర్ వివరణ కోరగానేను బాబు బద్రీనాధ్‌ను చిన్నాకు డబ్బులు ఇవ్వమని చెప్ప లేదు. ప్రభుత్వ ఉద్యోగం ఇస్తాడని చెప్పి పరిచయం చేపించినట్లు యుగంధర్ మేజర్ న్యూస్‌కు తెలిపారు.



# రాయలవారికోటలో ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే, జాయింట్ కలెక్టర్

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా చంద్రగిరి రాయలవారి కోటలో మహిళ సాధికారత జాతీయ సదస్సు సంబంధించిన కార్యక్రమంలో ఏర్పాట్లను చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ ఆదివారం సాయంత్రం పరిశీలించారు. మహిళ సాధికారత జాతీయ సదస్సు నిర్వహించే సభ ప్రాంగణం, డైనింగ్‌హాల్‌లో ఏర్పాట్లను ఎమ్మెల్యే పులివర్తి నాని, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ పరిశీలించారు. లైటింగ్ షోలో నిర్వహించేటప్పుడు అంతరాయం కలగకుండా చూడాలని కోట నిర్వాహకులకు తెలిపిన ఎమ్మెల్యే వారు కోరారు. అదేవిధంగా వాహనాల పార్కింగ్ సక్రమంగా చూడాలని పోలీసులను ఆదేశించారు. మహిళా సాధికారత సదస్సుకు సంబంధించి విందు భోజనాలకు. లైట్ మ్యూజికల్ షోను తిలకించేందుకు వస్తున్న ప్రజాప్రతినిధులకు అధికారులకు సంబంధించి భద్రతపై సంబంధిత పోలీస్ అధికారులతో చర్చించారు. వచ్చే అతిథులకు ఎటువంటి ఆటంకం కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే పులివర్తి నాని, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ అధికారులను ఆదేశించారు.










# మహిళా సాధికారత జాతీయ సదస్సులో భాగంగా చంద్రగిరి కోటలో అతిథులకు ఆతిథ్యం

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** తిరుపతిలో నిర్వహిస్తున్న మహిళా సాధికారతపై పార్లమెంటు శాసనసభ కమిటీల జాతీయ సదస్సులో భాగంగా ఆదివారం రాత్రి చంద్రగిరి మండల కేంద్రంలోని చంద్రగిరి కోట నందు సదస్సుకు విచ్చేసిన వివిధ రాష్ట్రాలకు చెందిన డెలిగేట్లకు రాష్ట్ర శాసనసభ స్పీకర్ ఆతిథ్యం ఇస్తున్నారు. ఇందులో భాగంగా చంద్రగిరి కోట విశేషాలను తెలుపు సౌండ్ అండ్ లైట్ కార్యక్రమాన్ని సభ్యులకు ప్రదర్శిస్తున్నారు. ఈ కార్యక్రమా నికి విచ్చేసిన పార్లమెంటరీ మహిళా సాధికారత కమిటీ అధ్యక్షురాలు డి.పురందేశ్వరి, రాజ్యసభ ఉపాధ్యక్షుడు హరివంశ్‌కి, ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ సి.అయ్యన్నపాత్రుడు, ఉప సభాపతి రఘురామ కృష్ణంరాజు,ఆంధ్రప్రదేశ్ శాసన వ్యవస్థ సెక్రటరీ జనరల్ ప్రసన్న కుమార్ సూర్య దేవర లకు స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ డా.వెంకటేశ్వర్, జాయింట్ కలెక్టర్ శుభంబన్సల్ విచ్చేసిన అతిథులను సతీ సమేతంగా ఆహ్వానిస్తున్న చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శ్రీకాళహస్తి, చిత్తూరు ఎమ్మెల్యేలు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి, గురజాల జగన్మోహన్, తుడా చైర్మన్ డాలర్ దివాకర్‌రెడ్డి, తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్. మౌర్య, తిరుపతి, అసిస్టెంట్ కలెక్టర్ సందీప్ రఘువంశీ,గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, తిరుపతి,శ్రీకాళహస్తి ఆర్డిఓలు రామ్మోహన్, భాను ప్రకాష్ రెడ్డి, పర్యాటక శాఖ రీజన్ డైరెక్టర్ రమణ ప్రసాద్, ఆంధ్రప్రదేశ్ శాసనసభ అధికారులు, సిబ్బంది, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.





# తాతయ్యగుంట గంగమ్మ ఆలయ పాలక మండలి ప్రమాణస్వీకారం





**తిరుపతి, మేజర్‌న్యూస్:** తాతయ్యగుంట గంగమ్మ ఆలయ పాలకమండలి సభ్యుల ప్రమాణస్వీకారం ఆదివారం ఉదయం సంప్రదాయబద్ధంగా జరిగింది. అమ్మవారిని దర్శించుకున్న పాలక మండలి సభ్యులు అనంతరం ఆలయ ప్రాంగణంలో ప్రమాణం చేశారు. దేవాదాయ శాఖ చట్టం 1987 ప్రకారం అధికారులు సభ్యులచేత ప్రమాణ స్వీకారం చేశారు. 11 మంది సభ్యులతో పాటు ఎక్స్ అపిషియో సభ్యులు పూజారి మురళీ స్వామి సహా ప్రతి ఒక్కరూ ప్రమాణ స్వీకారం చేశారు. ఛైర్మన్ నైనార్ మహేష్ యాదవ్ నేతృత్వంలో ఆదివారం మంచి ముహూర్తం కావడంతో ఉదయం 8 గంటల నుంచి 8.20 గంటల మధ్య సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ముఖ్యఅథిగా ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు హాజరైయ్యారు. అలాగే శ్యాప్ ఛైర్మన్ రవి నాయుడు, యాదవ కార్పోరేషన్ ఛైర్మన్ నరసింహ యాదవ్, టిడిపి క్లస్టర్ ఇన్చార్జ్ పులుగోరు మురళీ కృష్ణా రెడ్డి, జనసేన నగర అధ్యక్షులు రాజా రెడ్డి పాల్గొన్నారు.

# 2047 నాటికి వికసిత్ భారత్ దృష్టికోణానికి మహిళలే పునాది



మన కుమార్తెలు విద్యావంతులు, స్వావలంబులు కానంతవరకు భారత్ సమగ్రంగా అభివృద్ధి చెందిన దేశంగా మారదు

నారీ శక్తి వందన్ చట్టం కేవలం ప్రాతినిధ్యం కోసం కాదు, ప్రజాస్వామ్యంలో మహిళలకు సరైన స్థానం కల్పించే చారిత్రక అడుగు

భారత రాజ్యాంగాన్ని లింగ సమానత్వానికి పునాది చేసేలా 15 మంది మహిళా సభ్యులు రాజ్యాంగ సభలో కీలక పాత్ర పోషించారు


ప్రాచీన పండితులు, స్వాతంత్ర్య సమరయోధులు నుండి రాష్ట్రపతులు, ప్రధాన మంత్రులు, ముఖ్య మంత్రులు, స్పీకర్ల వరకు భారతదేశం మహిళా నాయకత్వాన్ని గర్వంగా కలిగి ఉంది

మహిళా సాధికారత అనేది నిరంతర ప్రక్రియ. కొత్త చట్టాలు, విధాన పరమైన సంస్కరణలు, గ్రామపంచాయతీ నుండి పార్లమెంట్ వరకు మహిళల భాగస్వామ్యం అవసరం

మహిళా సాధికారత కమిటీల జాతీయ సదస్సులు సమగ్ర విధాన నిర్మాణానికి మార్గం సుగమం చేస్తాయి : లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** మహిళల ఆధ్వర్యంలోని అభివృద్ధి, బాలల సంక్షేమమే 2047 నాటికి వికసిత్ భారత్ దృష్టికోణానికి పునాది అని లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా అన్నారు. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా పార్లమెంట్ రాష్ట్ర/కేంద్రపాలిత ప్రాంతాల శాసనసభల మహిళా సాధికారత కమిటీల చారిత్రక మొదటి జాతీయ సదస్సును తిరుపతిలో ప్రారంభించారు. ఆదివారం ఉదయం స్థానిక తిరుచానూర్ రాహుల్ కన్వెన్షన్ సెంటర్ నందు ఈనెల 14, 15 తేదీలలో రెండు రోజుల పాటు జరగనున్న జాతీయ మహిళా సాదికారత సదస్సును జాతీయ గీతం రాష్ట్ర గీతాలాపన అనంతరం పార్లమెంటరీ మహిళా సాధికారత కమిటీ అధ్యక్షురాలు డి.పురందేశ్వరి, రాజ్యసభ ఉపాధ్యక్షుడు హరివంశ్, ఆంధ్రప్రదేశ్ శాసన సభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, ఉప సభాపతి రఘురామ కృష్ణంరాజు, ఆంధ్రప్రదేశ్ ఆర్థిక





శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి పయ్యావుల కేశవ్, రాష్ట్ర మహిళా సంక్షేమ కమిటీ చైర్పర్సన్ గౌరు చరితా రెడ్డి, ఆంధ్రప్రదేశ్ శాసనవ్యవస్థ సెక్రటరీ జనరల్ ప్రసన్నకుమార్ సూర్యదేవరలతో కలసి లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. సభ ప్రారంభానికి ముందు సదస్సు ప్రాంగణానికి చేరుకున్న లోక్ సభ స్పీకర్‌కు రాజ్య సభ ఉపాధ్యక్షుడు రాజ్యసభ ఉపాధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్, ఉప సభాపతి, ఆంధ్రప్రదేశ్ ఆర్థిక శాసనసభ వ్యవహారాల శాఖా మాత్యులు, రాష్ట్రమహిళా సంక్షేమ కమిటీ చైర్పర్సన్, ఆంధ్ర ప్రదేశ్ శాసన వ్యవస్థ సెక్రటరీ జనరల్ స్వాగతం పలికారు. తరువాత లోక్‌సభ స్పీకర్ పోలీస్ గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం తిరుపతి ఎంపి. గురుమూర్తి, చిత్తూరు ఎంపి దగ్గుమల్ల ప్రసాద్‌రావు, చంద్రగిరి, తిరుపతి, శ్రీకాళహస్తి, పూతలపట్టు, సత్యవేడు, నగరి, వెంకటగిరి, ఎంఎల్‌ఎలు, తుడా చైర్మన్ లోక్ సభ స్పీకర్ కు పుష్ప గుచ్చాలు అందించి,శాలువాలు కప్పి స్వాగతం పలికారు. ఆంధ్రప్రదేశ్ శాసన సభ స్పీకర్ రాష్ట్ర హోమ్ మినిస్టర్ వంగలపూడి అనిత, రాష్ట్ర బీసీ వెల్ఫేర్ చేనేత జౌలి శాఖల మంత్రి సవిత, రాష్ట్ర స్త్రీ,శిశు సంక్షేమ,గిరిజన శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణిలను స్పీకర్‌కు పరిచయం చేశారు. జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్, నగరపాలక సంస్థ కమీషనర్ ఎన్.మౌర్య స్పీకర్‌కు పుష్ప గుచ్చాలు అందించారు. అనంతరం వివిధ రాష్ట్రాలకు చెందిన కమిటీ సభ్యులతో కలిసి గ్రూప్‌ఫోటో దిగారు. తదనంతరం ఫోటో ఎక్జిబిషన్‌ను ప్రారంభించి సభ్యులతో కలసి తిలకించారు. జ్యోతి ప్రజ్వలన అనంతరం వేదికపై ఉన్న లోక్ సభ స్పీకర్, రాజ్య సభ చైర్మన్ తదితర ప్రముఖులకు శాసన సభ సబాపతి, ఉప సభాపతి లు శాలువాలు కప్పి, శ్రీవారి చిత్రపటాలను బహుకరించారు. లోక్ సభ సెక్రటేరియట్ ద్వారా ప్రచురించిన సదస్సుకు సంబంధించిన సావనీర్‌ను లోక్‌సభ స్పీకర్ ఆవిష్కరించారు. లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా మాట్లాడుతూ భారతదేశం వికసిత్ భారత్‌గా మారాలంటే మహిళా సాధికారత, బాలల సంక్షేమమే పునాది కావాలన్నారు. మన కుమార్తెలు చదువుకొని స్వయం ఆధారితులైతేనే భారతదేశం సమగ్ర, అభివృద్ధి చెందిన దేశంగా మారుతుంది" అని స్పష్టం చేశారు. ఈ రెండురోజుల సదస్సు "వికసిత్ భారత్ కోసం మహిళా ఆధ్వర్యంలోని అభివృద్ధి" అనే ప్రధాన అంశంతో జరుగుతోందన్నారు. ఇందులో జెండర్ రెస్పాన్సివ్ బడ్జెటింగ్ (లింగానుసార అనుకూల బడ్జెట్) కొత్త సాంకేతిక సవాళ్లను ఎదుర్కొనేందుకు మహిళలకు సాధికారత అంశాలపై ప్రత్యేక చర్చలు జరుగుతున్నాయన్నారు. మహిళల సాధికారత అనేది ఒకేసారి జరిగే కార్యాచరణ కాదని, నిరంతర ప్రక్రియన్నారు. మహిళల కృషి చారిత్రక నేపథ్యాన్ని వివరిస్తూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగం, ధైర్యం భారత సమాజాన్ని సమానత్వ దిశగా నడిపిందన్నారు. రాజ్యాంగ సభలో 15 మంది మహిళలు పాల్గొని భారత రాజ్యాంగాన్ని లింగ సమానత్వానికి అనుగుణంగా రూపొందించారన్నారు. గార్గి, అనసూయ వంటి పండితులు, రాణి రుద్రమాదేవి, రాణి లక్ష్మీబాయి వంటి యోధులు, నేటి శాస్త్రం, క్రీడలు, సాంకేతికం, రాజకీయ రంగాలలోనూ మహిళల పాత్రను గర్వంగా గుర్తుచేశారు. నారీ శక్తి వందన్ అధినియమం (మహిళలకు శాసనసభలలో రిజర్వేషన్) చారిత్రక చట్టంగా పేర్కొన్నారు. సదస్సు ప్రాముఖ్యతను వివరిస్తూ పార్లమెంట్, రాష్ట్ర శాసనసభల మహిళా సాధికారత కమిటీల ప్రతినిధులు, 20కి పైగా రాష్ట్రాల నుండి నాయకులు పాల్గొన్నారన్నారు. రాజ్యసభఉపాధ్యక్షుడు హరివంశ్ నారాయణ్ సింగ్ మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు టెక్నాలజీ హబ్‌లు, స్కిల్ డెవలప్‌మెంట్‌లో చేస్తున్న కృషి ప్రశంసనీయం అన్నారు . మహిళా స్వశక్తీకరణ కోసం ప్రభుత్వ పథకాల ద్వారా సాధించిన పురోగతిని ఈ సందర్భంగా వివరించారు. లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీ కమిటీల చురుకైన సహకారాన్ని ఆయన అభినందించారు. నందమూరి తారకరామారావు సేవలు ఆంధ్ర మట్టికి గౌరవం అన్నారు. తిరుపతిలో జరిగిన ఈ





సదస్సు మహిళా స్వ శక్తీకరణపై లోతైన చర్చలకు ముఖ్య వేదికగా నిలిచిందన్నారు. ఆంధ్రప్రదేశ్ స్వాతంత్ర్య సమర యోధులు, సాహితీవేత్తలు, ఆధ్యాత్మిక నాయకులకు ఆయన శ్రద్ధాంజలి ఘటించారు. భారత రాజ్యాంగం మహిళల హక్కులకు బలమైన పునాదులు వేసిందని, బీహార్ రాష్ట్రం 50% మహిళా రిజర్వేషన్ అమలు చేసిందని, దేశంలో 41.50 లక్షల మహిళా ప్రజాప్రతినిధులు ఉన్నారన్నారు. ప్రధాని మోదీ పథకాలు జనధన్ యోజన, ఆవాస్ యోజన, నమో డ్రోన్ దీదీ – మహిళల ఆర్థిక స్వావలంబనలో మైలురాళ్లు అని వివరించారు. అలాగే ఆంధ్రప్రదేశ్‌లోని హైటెక్‌సిటీ, శ్రీసిటీ వంటివి మహిళలకు పెద్దఎత్తున ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాయన్నారు. చట్టాలు మారడం సరిపోదని, సామాజిక అవగాహన పెరగాలి అని స్పష్టం చేశారు. ఇందుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఎన్నిక దేశానికి ప్రేరణాత్మక ఉదాహరణ అన్నారు. సదస్సు విజయవంతంగా నిర్వహించినందుకు ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్, రాష్ట్ర ప్రభుత్వానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. భారత పార్లమెంట్ మహిళా సాధికారత కమిటీ చైర్‌పర్సన్ పురందేశ్వరి మాట్లాడుతూ 2047 నాటికి వికసిత్ భారత్ యొక్క లక్ష్యాలను సాధించడంలో సమానత్వం, సమ్మిళితత్వం, సాధికారత యొక్క ప్రాముఖ్యతను వివరించారు. మహిళా నేతృత్వంలోని అభివృద్ధి భారతదేశ జాతీయ వ్యూహంలో ఒక ముఖ్యమైన అంశమని ప్రధానమంత్రి నరేంద్ర మోడీజీ పేర్కొన్నారన్నారు. రాష్ట్ర శాసనవ్యవహారాల శాఖా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ ఈ సదస్సు మహిళలకు సురక్షితత, విద్య, నైపుణ్యాలు, అభివృద్ధిలో సమాన భాగస్వామ్యాన్ని కల్పించే దిశగా చట్టసభ్యులందరినీ ఏకం చేస్తుందని తెలిపారు. ఇది వికసిత్ భారత్–2047, స్వర్ణ ఆంధ్ర–2047 లక్ష్యాల వైపు ఒక ముఖ్యమైన అడుగుగా నిలుస్తుందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ మహిళా సాధికారత కోసం సమాన అవకాశాలు, సురక్షిత సమాజం, గౌరవమైన జీవితం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. మద్యాహ్న భోజన విరామ సమయంలో శాసన సభ స్పీకర్, డిప్యుటీ స్పీకర్ జిల్లా కలెక్టర్‌తో కలసి భోజన ఏర్పాట్లను పరిశీలించి సదస్సుకు హాజరైన వారితో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో వివిధ రాష్ట్రాల డెలిగేట్లు, గూడూరు, సూళ్ళురుపేట, జి.డి. నెల్లూరు, రాప్తాడు, ఆళ్లగడ్డ, కడప జిల్లాల ఎమ్మెల్యేలు, యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహయాదవ్, తిరుపతి బ్యూటిఫికేషన్ చైర్మన్ సుగుణమ్మ, రాష్ట్రమీడియాకోఆర్డి నేటర్ శ్రీధర్‌వర్మ, జిల్లా అధికారులు, రాష్ట్ర శాసన వ్యవస్థకు సంబందించిన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# శరన్నవరాత్రి గోడపత్రికల ఆవిష్కరణ

**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వరస్వామి వారి ఆలయానికి అనుబంధ ఆలయమైన కనకాచలంపై వెలసిన కనకదుర్గ అమ్మవారి దేవీ శరన్నవరాత్రులు వాల్ పోస్టర్లను ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి ఆదివారం ఆవిష్కరించారు. ఈనెల 22 నుంచి అక్టోబర్ 1వరకు నిర్వహించనున్న వార్షిక ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఆలయ ప్రాంగణంలోని శ్రీమేధా గురు దక్షిణామూర్తి స్వామి సన్నిధానం వద్ద గోడ పత్రికలను (వాల్ పోస్టర్లు) ఆలయ అధికారులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి టి.బాపిరెడ్డి, డిప్యూటీ ఈవో ఎన్.ఆర్ కృష్ణారెడ్డి, ఏఈవోలు మోహన్, విద్యాసాగర్ రెడ్డి, లోకేష్, పర్యవేక్షకులు నాగభూషణం, ఉపాలయాల పర్యవేక్షకులు రవి, గుమస్తా లక్ష్మయ్య, టెంపుల్ ఇన్స్పెక్టర్ సుదర్శన్, ఆలయ ప్రధాన అర్చకులు కరుణాకరన్ గురుకుల్, వేద పండితులు, అర్చకులు, సిబ్బంది, స్థానిక నాయకులు పాల్గొన్నారు.





## పరశురామేశ్వర స్వామి సేవలో తిరుపతి అసిస్టెంట్ కలెక్టర్

**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** ఏర్పేడు మండలం గుడిమల్లం ఆనందపల్లి సమేత పరుశురామేశ్వర స్వామి సేవలో తిరుపతి జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ సందీప్ రఘ్వున్షన్ విచ్చేశారు. వారిని ఆలయ చైర్మన్ భర్తల గిరినాయుడు ఆలయ కార్య నిర్వహణ అధికారి రామచంద్ర రెడ్డి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం వారికి స్వామి వారి విశిష్టతను తెలియజేసి స్వామివారి ప్రత్యేక దర్శనం చేయించారు. వినాయక స్వామి మండపం వద్ద వారికి స్వామివారి కండువాతో సత్కరించి, వేదపండితులు ఆశీర్వదించి స్వామివారి తీర్థప్రసాదాలును అందజేశారు.

## వృద్ధులకు దుస్తులు అన్నదాన కార్యక్రమం



**కార్వేటినగరం (మేజర్‌న్యూస్):** కార్వేటినగరం సబ్ రిజిస్టర్ గా పనిచేస్తున్న సత్య ప్రసాద్ రాస్ వృద్ధాశ్రమంలో ఉన్న వృద్ధులకు దుస్తులు, అన్నదాన కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. మహిమదాస్, తంగరాజ్, శోభితం, రత్నం, దేవి, రామ్మూర్తి, పెరుమాళ్, చిన్న కన్నమ్మ, పునీతమ్మ జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు కోమల సుధీర్ కుమార్, సూపర్వైజర్, ప్రకాష్ వృద్ధులు పాల్గొన్నారు.

## జగత్ ప్రకాష్ నడ్డాకి కోలా ఆనంద్ స్వాగతం



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** విశాఖ పట్టణంలో సారథ్యం బహిరంగ సభ కోసం రాష్ట్రానికి విచ్చేసిన బిజెపి జాతీయ అధ్యక్షులు, కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, ఎరువులు, రసాయనాలు శాఖలు మంత్రి జగత్ ప్రకాష్ నడ్డాకి విశాఖలో నోవోటల్ హొటల్ రాష్ట్ర మంత్రి సత్యకుమార్, రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్ మాధవ్, తిరుపతి జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్, పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలసి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ స్వాగతం పలకడం జరిగింది.

## లోకో సభ స్పీకర్ ఓం బిర్లాతో బిజెపి నేత చంద్రప్ప



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** తిరుపతిలో నిర్వహించబడుతున్న జాతీయ మహిళా సాధికారత సదస్సుకు లోక్ సభా స్పీకర్ ఓంబిర్లా విచ్చేశారు. వారిని టీటీడీ ధర్మకర్తల మండలి సభ్యులు భాను ప్రకాష్ రెడ్డితో బిజెపి తిరుపతి జిల్లా మాజీ అధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు.

## ఏయూ ఎన్టీఈఏ నూతన కార్యవర్గం ఎన్నిక



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఏపీ ఆల్ యూనివర్సిటీస్ నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ నూతనకార్యవర్గం ఎంపికైంది. ఈ మేరుకు అనంతపురం ఎస్కే యూనివర్సిటీ వేధికగా ఆదివారం జరిగిన ఎన్నికలలో నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేసినట్లు ఎన్నికల అధికారి గుర్రం కొండ శ్రీధర్ తెలిపారు. అధ్యక్షులుగా ఎస్కే వర్సిటీకి చెందిన తిమ్మప్ప, జనరల్ సెక్రటెరీగా ఎస్వీయూకు చెందిన ఎన్.సుబ్రమణ్యం, మీడియా కోఆర్డిరేటర్‌గా ఎస్వీయూకు చెందిన మనోజ్‌కుమార్ ఎన్నికైనట్లు తెలిపారు. ఎన్నికైన నూతన కార్యవర్గాన్ని అభినందించారు.

## స్పీకర్ ఓం బిర్లాకు పిసి రాయల్ సన్మానం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** లోకసభ స్పీకర్ ఓం బిర్లాను కస్తూర్బా గాంధీ కేంద్ర ట్రస్ట్ చైర్మన్, విమానాశ్రయ అథారిటీ ఆఫ్ ఇండియా సభ్యులు డా.పిసి రాయులు ఘనంగా సన్మానించారు. తిరుపతిలో జరిగే మహిళా సాధికారత జాతీయ సదస్సులో పాల్గొనేందుకు విచ్చేసిన స్పీకర్ ఓంబిర్లాను పిసి.రాయలు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. టిటిడి బోర్డు సభ్యులు భానుప్రకాశ్ రెడ్డితో కలిసి స్పీకర్‌ను ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు.

## నేడు తహసీల్దార్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే రద్దు



**రేణిగుంట, మేజర్‌న్యూస్:** నేడు తహసీల్దార్ కార్యాలయంలో జరగాల్సిన పి.జి.ఆర్.ఎస్ రద్దు చేయడమైనది అని రేణిగుంట తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి ఆదివారం పత్రిక ప్రకటన విడుదల చేశారు. తిరుపతిలో జరుగుతున్న మహిళా సాధికారత పై పార్లమెంటు మరియు శాసన సభ, మండలి కమిటీల మొదటి జాతీయ సదస్సు నేపథ్యంలో సోమవారం జరగవలసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక జిల్లా స్థాయిలో, మండల స్థాయిలో జరగు గ్రివెన్స్ డేను రద్దు చేయడమైనదన్నారు. కావున అర్జీ దారులు ఎవరు జిల్లా కేంద్రానికి కాని, మండలకేంద్రాలలోని కార్యాలయాలకు రాకుడదన్నారు.

## మల్లంపల్లిలో దొంగతనం



**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** మండలంలోని మల్లంపల్లిలో రెండు గిరిజన కుటుంబాలలో గుర్తు తెలియని నిందితులు చోరీకి పాల్పడ్డారు. ఒక గృహంలో ఏమి వారికి లభించలేదు. గజ్జల నాగరాజ-నారాయణమ్మ అనే ఇంటిలో రెండు సవర్ల బంగారు ఆభరణాలు చోరీకి గురైనట్లు గుర్తించారు. బాధితులు వెంకటగిరి జాతరకు బుధవారం సాయంత్రం వెళ్లి ఆదివారం ఇంటికి చేరుకోవడంతో ఈ చోరీ జరిగినట్లు గుర్తించారు. ఒక చైను, (రెండు సవరణలు), కమ్మలు ఒక జత, రెండు ఉంగరాలు మొత్తం మూడు సవర్లు బంగారు చోరీకి గురైనట్లు బాధితులు తెలిపారు.

## బాల్య వివాహ రహిత ప్రపంచాన్ని సృష్టించడానికి మనమంతా కృషి చేయాలి

### ప్రగతి సంస్థ జిల్లా కోఆర్డినేటర్ రాజారెడ్డి




**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ప్రపంచవ్యాప్తంగా బాల్య వివాహాలను నివారించడానికి ప్రభుత్వంతో కలిసి యాక్సెస్ టు జస్టిస్ ఫర్ చిల్డ్రన్ సంస్థ గ్లోబల్ ఇంటర్ ఫెయిత్ ప్లెడ్జ్ వీకెండ్ కార్యక్రమాన్ని 100 దేశాలలో ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేవాలయాలు, చర్చిలు, మసీదులలో మత గురువులతో బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేపించడం జరుగుతుంది. యాక్సెస్ టు జస్టిస్ ఫర్ చిల్డ్రన్ ప్రాజెక్ట్‌లో భాగస్తులైన ప్రగతి సంస్థ ఆదివారం శ్రీకాళహస్తిలో పూసలవీధి మసీదులో ప్రెసిడెంట్ షాన్వాస్ ఆధ్వర్యంలో ఇమామ్, ముస్లిం సోదరులతో, చర్చ్ పాస్టర్లు అంబ్రోస్ వివిధ సంఘాలు పెద్దలతో బాల్యవివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేపించారు. ప్రగతి జిల్లా ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ రాజారెడ్డి మాట్లాడుతూ సమాజంలో బాల్య వివాహాలను నివారించడానికి ప్రభుత్వంతో కలిసి ప్రపంచవ్యాప్తంగా బాల్యవివాహాలను నివారించడానికి గ్లోబల్ ఇంటర్ ఫెయిత్ ప్లెడ్జ్ వీకెండ్ కార్యక్రమాన్ని 100 దేశాలలో ప్రారంభించారు. వివాహాలు జరగడానికి వేదికైన దేవాలయాలు, మసీదులు, చర్చిలలో బాల్యవివాహాలపైన అవగాహన కల్పించడం చాలా మంచి కార్యక్రమమన్నారు. ఎక్కువ వివాహాలు జరిగే దేవాలయాల్లో పురోహితులు, మసీదులలో ఖాజీ, హాజరత్, హిమాం, చర్చల్లో పాస్టర్, మత పెద్దలతో బాల్య వివాహాలు గురించి చర్చించి వారి ద్వారా సమాజానికి సందేశం ఇప్పించగలిగితే ప్రజల్లో అవగాహన మరికొంచెం పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మసీద్ ప్రెసిడెంట్ షాన్వాస్, ఇమామ్, లాలు భాష, షబ్బీర్, ఉస్మాన్, మౌలాలి ,అబ్దుల్లా, పాస్టర్స్ అంబ్రోస్ , ఫ్రఫైల్ , డేనియల్, లూకా, సోషల్ యాక్టివిస్ట్ గోవర్ధన్, ప్రగతి సంస్థ జిల్లా కోఆర్డినేటర్ రాజారెడ్డి, కమ్యూనిటీ సోషల్ వర్కర్స్ చందమామల కోటయ్య,లత, మోహన్ బాబు పాల్గొన్నారు.

## తాగునీటి ట్యాంకును శుభ్రం చేసి నీటి సరఫరా చేయరా?



**కార్వేటినగరం (మేజర్‌న్యూస్):** మండలంలోని కేశవకుప్పం ఎస్టి కాలనీ సమీపంలో తాగునీటి ట్యాంకును 20 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేశారు. అయితే ట్యాంక్ నిర్మించిన అప్పటి నుంచి లీకేజీ అవుతోంది. ఈ పంచాయతీలో 500 కుటుంబాలు 2000 మంది జనాభా ఉన్నారు. ఈ పంచాయతీలో బోరు వేసి మూడు గ్రామాలకు పైప్లైన్ ద్వారా నీటిని సరఫరా చేస్తున్నారు. విద్యుత్తులేని సమయంలో తాగునీటికి ఇబ్బందులు పడుతున్నారు. ఈ తాగునీటి ట్యాంకు శిథిలావస్థకు చేరుకోవడంతో పాటు శుభ్రం చేయడానికి వీలులేకుండా ఉంది. ఇప్పటికైనా ఎమ్మెల్యే డాక్టర్ వి.ఎం థామస్, ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి తాగునీటి ట్యాంకును మరమ్మత్తులు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ఈ భవనం పూర్తి చేయరా



**కార్వేటినగరం (మేజర్‌న్యూస్):** మండలంలోని ఎంఎం విలాసం పంచాయతీ గ్రామ సచివాలయ భవనం, రైతు సేవ కేంద్రం భవనాలు నిర్మాణాలు వైయస్సార్ పాలనలో అర్ధాంతంగా ఆగిపోయింది. నిధులు ఇవ్వకపోవడంతో ఆ పనులు ఆగిపోయిందని తెలిపారు. దీనివల్ల లక్షల రూపాయలు వృధా అవుతున్నది. ఈ భవనాలు ఈ భవనాలు వాడుకులోకి తీసుకు రావాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ భవనాల్లో అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి భవనం పూర్తయ్యాలా చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

## శునకాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు



**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** చిత్తూరు నగర పరిధిలో వీధి శునకాల నియంత్రణకు నగరపాలక సంస్థ, కలెక్టర్ సుమిత్‌కుమార్, ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ ఆదేశాల మేరకు కమిషనర్ నరసింహ ప్రసాద్ ఆధ్వర్యంలో ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. నగరపాలక వాహనాలు షెడ్డులోఏర్పాటు చేసిన యానిమల్ బర్త్ కంట్రోల్ (ఎబీసీ) సెంటర్ లో వీధి శునకాలకు కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు నిర్వహిస్తున్నారు. పశుసంవర్ధక శాఖ వైద్యుల బృందం శస్త్ర చికిత్సలు చేస్తున్నారు. చికిత్సల అనంతరం శునకాలకు ఏఆర్వీ (యాంటి రేబిస్ వ్యాక్సిన్) వేసి మూడు రోజులపాటు ప్రత్యేక షెల్టర్‌లో ఉంచి ఆహారం అందించడం జరుగుతుంది. వాటి ఆరోగ్య పరిస్థితి మెరుగైన తర్వాత వాటిని తిరిగి యధా స్థానంలో వదిలేస్తున్నారు. 2025 ఫిబ్రవరి నుండి ఇప్పటివరకు 400 శునకాలు (190 మగ, 210 ఆడ) శాస్త్ర చికిత్సలు నిర్వహించడం జరిగిందని ఎంహెచ్వో డా.పి.లోకేష్ తెలిపారు. నగరంలోని అన్ని వార్డుల నుంచి ప్రాధాన్యతా క్రమంలో వీధి శునకాలను పట్టి శస్త్ర చికిత్సలు, యాంటి రెబిస్ వ్యాక్సిన్లు వేయిస్తున్నామన్నారు. ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందన్నారు. నగర ప్రజలు సహకరించాలని కోరారు.



## ఐక్యంగా ఉన్నప్పుడే..అభివృద్ధి పథంలో ముందుకెళ్లగలం: ఆరణి శ్రీనివాసులు

**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలోని బలిజలందరూ ఐకమత్యమే మహాబలం అన్న విధంగా ఐక్యంగా ముందుకెళ్ళినప్పుడే అభివృద్ధి పథంలో ముందుకెళ్లగలమని తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు సూచించారు. ఆదివారం స్థానిక ఉదయా ఇంటర్నేషనల్ హొటల్ నందు బలిజ సేన రాష్ట్ర అధ్యక్షుడు ఆర్కాట్ కృష్ణ ప్రసాద్ అధ్యక్షతన బలిజసేన రాష్ట్రస్థాయి సమావేశం ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, రాష్ట్ర హస్త,చేనేత కళల డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ హాజరయ్యారు. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా 600మందికిపైగా సభ్యులు హాజరయ్యారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే శ్రీనివాసులు మాట్లాడుతూ బలిజలందరూ ఒక్కతాటిపై ఉంటూ ఒకరికొకరు సహకరించుకుంటూ ముందుకు వెళితేనే అందరూ బాగుంటామన్నారు. 2024ఎన్నికల్లో తిరుపతి నియోజకవర్గంలో తాను జనసేన ఎమ్మెల్యేగా గెలవడానికి బలిజలందరూ ఏకమై అత్యధిక మెజార్టీ ఇచ్చి తన గెలుపుకు కారణం కావడం ఆనందంగా ఉందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి ఆయా జిల్లాలలోని బలిజ సేన కార్యవర్గానికి సంఘంలోని బలిజలకు ఆర్థికంగా సామాజికంగా అండగా ఉండాలన్నారు. డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ మాట్లాడుతూ జనసేన పార్టీకితోడుగా బలిజసేన ఉందన్నారు. అలాగే సేవలకు వెనుకంజ వేయకుండా ముందుకు వెళ్లేవారు కూడా బలిజలేనన్నారు. అతిథుల చేతుల మీదుగా బలిజసేన లోగోతో ఉన్న గొడుగులను సభ్యులందరికీ పంచిపెట్టారు. బలిజరాష్ట్ర కార్యవర్గానికి పుష్పగుచ్ఛం, శాలువాతో ఘనంగా సత్కరించి, మెమెంటోలను అందజేశారు. కార్యక్రమంలో బలిజసేన రాష్ట్ర అధ్యక్షుడు ఆర్కాట్ కృష్ణ ప్రసాద్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ సురేష్, ఉపాధ్యక్షులు రాయని రమేష్, మస్తాన్ రాయల్, సంయుక్త కార్యదర్శి గీతాంజలి రమణ, రెడ్డి రాణి, కోఆర్డినేటర్ రామకృష్ణ, యువత అధ్యక్షుడు అనంతరాయల్, ప్రతినిధులు నరసింహ, దుమ్ము రాయల్, కిరణ్ బాబు, శివ, మురళి, హరీష్, ప్రసాద్, అనూష, సావిత్రమ్మ పాల్గొన్నారు.



## బలిజ సంఘం ఆత్మీయ సమావేశం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** తిరుపతి ఉదయ్ ఇంటర్నేషనల్ హెటల్ లో రాష్ట్ర బలిజసేన కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బలిజ, కాపు కుల నాయకులు చాలా మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి నియోజకవర్గం బలిజ సేన అధ్యక్షులు కుప్పాల వెంకటేష్ (దుమ్ము రాయల్), బలిజ సేన నాయకులు మురళి, కృష్ణతేజ, అనిల్ శ్రీకాళహస్తి నియోజకవర్గం బలిజ నాయకులు పాల్గొన్నారు.



## ఏపీఐఐసీ డైరెక్టర్ ప్రేమ్ కుమార్‌కు ఘనంగా సన్మానం

**కుప్పం, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ (ఏపీఐఐసీ) డైరెక్టర్‌గా నియమితులైన టీడీపీ కుప్పం మండల అధ్యక్షుడు ప్రేమ్‌కుమార్‌ను టీడీపీ తెలుగు యువత నాయకులు ఘనంగా సన్మానం చేశారు. వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధినేత నానా చంద్రబాబు నాయుడు ఆశయాలకు అనుగుణంగా పార్టీ అభివృద్ధి లక్ష్యంగా యువతకు నిత్యం అందుబాటులో ఉంటూ పార్టీ అభివృద్ధికి ఎన్నో పోరాటాలు చేసిన ప్రేమ్ ప్రేమ్ కుమార్‌కి ఏపీఐఐసీ డైరెక్టర్ ఇవ్వడం చాలా సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో చెక్కునత్తం మణి, మురళి, వేడి, జెకె సంతోష్, నాయకులు పాల్గొన్నారు.



## బాలసుబ్రమణ్యంకు అరుదైన అవకాశం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎస్వీయూ మెకానికల్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన డాక్టర్ ఎన్.బాల సుబ్రమణ్యంకు ఇంటర్నేషనల్ జర్నల్ ఆఫ్ సైన్స్, ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ఎడిటోరియల్ బోర్డులో సభ్యత్వం లభించింది. ఈ మేరకు ఆయనకు సభ్యత్వం కల్పిస్తూ అంతర్జాతీయ సంస్థ ఆదివారం ఉత్తర్వులు జారీ చేసింది. అలాగే ఆయన ఇంటర్నేషనల్ జర్నల్ ఆఫ్ ఇంజనీరింగ్ రీసెర్చ్ అండ్ సైన్స్, ఎడ్విన్ గ్రూప్ ఆఫ్ జర్నల్స్ వంటి ప్రముఖ పత్రికల ఎడిటోరియల్ బోర్డులోనూ, ఇంటర్నేషనల్ జర్నల్ ఆఫ్ ఇన్నోవేటివ్ రీసెర్చ్ ఇన్ టెక్నాలజీ, జర్నల్ ఆఫ్ ఎమర్జింగ్ టెక్నాలజీ అండ్ ఇన్నోవేటివ్ రీసెర్చ్ వంటి అంతర్జాతీయ పత్రికలకు సమీక్షకుడిగా వ్యవహరిస్తున్నారు.



## నేడు ఎస్వీయూలో రౌంటేబుల్ సమావేశం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎస్వీయూ గత 70 ఏళ్ల చరిత్రలో ఎన్నడూ లేని విధంగా నేడు విద్యార్థులు, విద్యార్థి సంఘాల ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసేలా చర్యలు తీసుకుంటున్నారు. సామాజిక అంశాలపై చర్చలు నిర్వహించుకోవడానికి సెమినార్ హాళ్లు, ఆడిటోరియంలు అనుమతి ఇవ్వకుండా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్, రిజిస్ట్రార్లు జారీ చేసిన అప్రజాస్వామిక ఉత్తర్వులను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థి సంఘాలు సోమవారం రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి విద్యార్థులు, విద్యార్థి సంఘాలు, మేధావులు, ప్రజాస్వామిక వాదులు పాల్గొనాలని వారు విజ్ఞప్తి చేశారు.

## ఆంధ్రప్రదేశ్ ల్యాబ్ టెక్నీషియన్స్ కమిటీ అడ్వైజర్‌గా మురళి నాయుడు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి ప్రభు క్లినిక్ డాక్టర్ మురళి నాయుడు ఆంధ్రప్రదేశ్ ల్యాబ్ అసోసియేషన్ రాష్ట్ర సమావేశం జరిగింది. రాష్ట్ర కమిటీ అడ్వైజర్‌గా నియమితులయ్యారు. శ్రీకాళహస్తి పట్టణం ల్యాబ్ టెక్నీషియన్స్ ఆయనకు అభినందనలు తెలియజేశారు.



## శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే, ఈఓ

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** మహిళా సాధికార కమిటీ సదస్సుకు హాజరైన మహిళ ప్రజాప్రతినిధులు అందరు రేపు శ్రీకాళహస్తీశ్వర స్వామి దర్శనానికి విచ్చేయుచున్న సందర్భంగా ఆలయ ఈఓతో కలిసి ఆలయ పరిసరాలను పరిశీలించి ప్రజా ప్రతినిధుల దర్శన ఏర్పాట్లపై ఈఓతో కలిసి అధికారులకు శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి సలహాలు, సూచనలు చేశారు.



## రేపు డిగ్రీ సీట్ల కేటాయింపు

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు, టీటీడీ డిగ్రీ కళాశాలల్లో పలు కోర్సులలో ప్రవేశాలకు సంబంధించి ఉన్నత విద్యామండలి వ్యవహరిస్తున్న తీరుపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికే సీట్ల కేటాయింపుపై పలు మార్లు వాయిదా వేస్తూ వస్తున్న అధికారులు సోమవారం అధికారికంగా విద్యార్థులకు సీట్ల కేటాయింపుపై మేసేజ్ లు పంపనున్నట్లు తెలియజేశారు. దీంతో సీట్లు సాధించి విద్యార్థులు ఆయా కళాశాలల్లో మంగళవారం రిపోర్టు చేయాల్సి ఉంటుంది.

## ఓజిలిలో నేడు గ్రీవెన్స్ డే రద్దు

**ఓజిలి, మేజర్‌న్యూస్:** మండలంలో సోమవారం నిర్వహించే గ్రీవెన్స్ డే కార్యక్రమాన్ని అనివార్య కారణాలవల్ల ఉన్నతాధికారులు ఆదేశాలు మేరకు రద్దు కాబడినదని ఆదివారం ఓ ప్రకటనలో తాసిల్దార్ పద్మావతి పేర్కొన్నారు. సోమవారం తిరుపతిలో జరిగే మహిళ సాధికారతకు ఉన్నత స్థాయి అధికారులు పాల్గొనడంతో గ్రీవెన్స్ డేను రద్దు చేయబడిందన్నారు. కావున మండలంలోని అర్జీదారులు కార్యాలయాలకు రాకూడదని తెలియజేశారు.

# నూతుగుంటపల్లిలో ఘనంగా బండి కుంభాలు

### పలు గ్రామాల నుంచి బండి కుంభం సేకరణ

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మండలంలోని అనుపల్లి, వేప కుప్పం పంచాయతీలతో పాటు చంద్రగిరి మండలం గంగుడుపల్లి పంచాయతీకు సంబంధించిన మహాభారత వార్షిక మహోత్సవం నూతుగుంటపల్లి, బీరమకుల కండ్రిగ గ్రామాలలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాలలో భాగంగా ఆదివారం లక్క గృహం నుంచి తప్పించుకున్న పాండవులు బ్రాహ్మణ వేషధారులై అడవులలో సంచరిస్తూ ఏక చక్రపురం అనే అగ్రహారంకు చేరుకున్నారు. అక్కడ భిక్షాటన చేస్తూ కాలం గడుపుతూ వచ్చారు. ఒకరోజు ఒక బ్రాహ్మణ కుటుంబం విలపిస్తుండగా కుంతీదేవి కారణం తెలుసుకుంది. ఆ గ్రామానికి సమీపాన ఉన్న అటవీ నుంచి రోజు ఓ రాక్షసుడు వచ్చి తన ఇష్టారాజ్యంగా దొరికిన వారిని దొరికినట్లు తినేసేవాడని, ఇలా ఉండగా గ్రామమంతా ఆ రాక్షసుడితో ఒక ఒప్పందం కుదుర్చుకుందని, దాని ప్రకారం ప్రతిరోజు ఒక ఇంటి నుంచి రెండు దున్నపోతులు బండెడు అన్నం ఒక మనిషి రాక్షసుడికి ఆహారంగా వెళ్లేవారని తెలుసుకుంది. ఆరోజు బ్రాహ్మణుల ఇంటివంతు వచ్చిందని బ్రాహ్మణులు ఈ విషయంగా దుఃఖిస్తూ ఉండటం కుంతి చూసి తన కుమారుడు భీమున్ని రాక్షసునికి ఆహారంగా పంపుతానని చెప్పింది. యథా ప్రకారంగా బండికి రెండు దున్నపోతుల కట్టి బండినిండా అన్నం వేసి భీమున్ని బండితో పాటుగా పంపారు. భీముడు మార్గ మధ్యలోనే బండిలోని అన్నాన్నంత తిని ఆలస్యంగా బకాసురుడు దగ్గరికి బండిని తోలుకొని వెళ్ళాడు. అప్పటికే ఆకలితో ఉగ్రుడై ఉన్న బకాసురుడు బండిలో అన్నం లేకపోవడానికి చూసి భీముని చంపి తినటానికి అతని పైకి దుమికాడు. భీముడు కూడా బకాసురుడితో తలపడ్డాడు ఇద్దరు మధ్య ముష్టి యుద్ధం జరిగింది చివరికి భీముని చేతిలో బకాసురుడు హతమయ్యాడు. ఇలాంటి పౌరాణిక సన్నివేశాలను ఆదివారం మధ్యాహ్నం హరికథ భాగవతారిణి జ్యోష్ణా గానం చేసి వినిపించారు.





## అలరించిన చిన్నారుల నృత్య ప్రదర్శన

**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్:** పట్టణంలోని రోటరీ క్లబ్‌లో ఆదివారం నిర్వహించిన చిన్నారుల నృత్యప్రదర్శన అలరించింది. శ్రీరామ్‌నగర్ కాలనీలోని సాయిబాబా సత్సంగకేంద్రం 22వ వార్షికోత్సవం పురస్కరించుకొని రోటరీ క్లబ్‌లో చిన్నారుల నృత్య ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. పలువురు చిన్నారులు సాయిబాబా గీతాలకు చేసిన నృత్యాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. మా ఇంటి దైవం మా కంటి దీపం నీవేలే సాయి అంటూ సాయిబాబాను స్తుతిస్తూ చిన్నారులు దర్శిని, జ్ఞాపిక, చందన, లోహిత్, రాజీవిని, జయవాణి బృందం చేసిన భరతనాటి ప్రదర్శన అద్యంతం ఆకట్టుకుంది.

## జీజేఎస్ఏ రాష్ట్ర అధ్యక్షులుగా రవి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఏపీ రాష్ట్ర ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకుల అసోసియేషన్ (జీజేఎల్ఎ) అధ్యక్షులుగా చంద్రగిరి ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలకు చెందిన ఎకనామిక్స్ అధ్యాపకులు వి.రవి ఎంపికయ్యారు. ఈ మేరకు ఆదివారం ఆఫీసర్స్ క్లబ్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి అసోసియేషన్ సాధారణ సమావేశంలో 2025–28 కాలవ్యవధికి గాను ఆయనను అధ్యక్షులుగా, గుంటూరుకు చెందిన అధ్యాపకులు నాగరాజును సెక్రటరీగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆయన మాట్లాడుతూ జీజేఎస్ఏ అధ్యక్షులుగా నాల్గవ సారి తనను ఎంపిక చేసిన అధ్యాపకులు ధన్యావాదాలు తెలియజేశారు. అధ్యాపకులు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. నూతన అధ్యక్షడిను ప్రిన్సిపాల్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డి. గోపాల్ రెడ్డి, ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యవర్గం సభ్యులు, రాజనాల, వంశీకృష్ణ, కిషోర్ కుమార్, రియాజ్, బోధనేతర సిబ్బంది, జిల్లా అధ్యక్షులు విశ్వేశ్వర రెడ్డి అభినందించారు.




# తాతయ్యగుంట గంగమ్మ గుడి చైర్మన్‌కు శుభాకాంక్షలు వెల్లువ

**తిరుపతి, మేజర్‌న్యూస్:** శ్రీ తాతయ్య గుంట గంగమ్మ గుడి చైర్మన్‌గా ఆదివారం బాధ్యతలు స్వీకరించిన నైనార్ మహేష్ యాదవ్‌కు తెలుగుదేశం పార్టీ నాయకులు, స్నేహితులు శుభాకాంక్షలు తెలిపారు. ఆయనతోపాటు ఆలయ పాలకమండలి సభ్యులు వినుకొండ లక్ష్మణరావు కూడా తెలుగుదేశం పార్టీ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో చైర్మన్ మహేష్ యాదవ్ మరెన్నో ఉన్నత పదవులు అలంకరించాలని వారు ఆకాంక్షించారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో శాప్ చైర్మన్ రవి నాయుడు, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, నగరపాలక డిప్యూటీ మేయర్ ఆర్ సి మునికృష్ణ, మౌలిక సదుపాయాల కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ ఊకా విజయకుమార్, రాయలసీమ మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మ, టిడిపి రాష్ట్ర నేత జెబి శ్రీనివాస్, కృష్ణ యాదవ్, రామారావులు పాల్గొన్నారు.



## దివ్యాంగులకు రాష్ట్ర ప్రభుత్వం అండ

**కుప్పం, మేజర్‌న్యూస్:** దివ్యాంగులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని మున్సిపల్ పార్టీ అధ్యక్షులు రాజ్ కుమార్, రెస్కో చైర్మన్ ప్రతాప్‌లు అన్నారు. కుప్పం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం దివ్యాంగులకు మూడు చక్రాల సైకిల్ ఉపకరణాలు, సహాయ పరికరాలును పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ కుప్పం ముద్దుబిడ్డ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో కడ పొలిటికల్ చైర్మన్ గవర్నమెంట్ విప్ కంచర్ల శ్రీకాంత్ సూచనల మేరకు దివ్యాంగుల కు మూడుచక్రాల సైకిల్, హియరింగ్ మిషన్స్, ఇతర సహాయ పరికరాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మున్సిపల్ అధ్యక్షులు, కడ అడ్వైజర్ కమిటీ మెంబర్ ఎస్.రాజ్ కుమార్, రెస్కో చైర్మన్ వీ.జీ ప్రతాప్ కుమార్, 11వ క్లస్టర్ ఇంచార్జీ కన్నన్, మున్సిపల్ చైర్మన్ సెల్వరాజ్, కౌన్సిలర్ దాము, వెంకీ, విష్ణు, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు దివ్యాంగులు ప్రజలు పాల్గొన్నారు.



# ఘనంగా కామధేను వాహనంపై వరసిద్ధుని వైభవం



**ఐరాల, మేజర్‌న్యూస్:** ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాణిపాకం స్వయంభూ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానంలో వైభవంగా జరుగుతున్న స్వామివారి ప్రత్యేకఉత్సవాలలో భాగంగా ఆదివారం రాత్రి కామధేను వాహనంపై సిద్ధి బుద్ధి సమేతుడైన వరసిద్ధి వినాయక స్వామి వారు ఊరేగుతూ భక్తులను అలరించాయి. ఈమేరకు ఆలయ వరుస ఉభయదార్లు కాణిపాకంకి చెందిన నాయీబ్రాహ్మణ వంశస్థులు ఉభయదార్లుగా వ్యవహరించారు. అదేవిధంగా ఆలయ ఉభయదార్లు ఆదివారం ఉదయం స్వామి వారి మూల విరాట్‌కు వివిధరకాల పరిమిళ సుగంధ ద్రవ్యాలతో అభిషేకం, చందన అలంకరణ సేవ నిర్వహించారు. అలాగే వివిధరకాల పరిమిళ సుగంధ ద్రవ్యాలతో అభిషేకించి స్వామివారికి వేదపండితులు చే మంత్ర ఘోష నడుమా దూ పదీప నైవేద్యం సమర్పించారు. అనంతరం భక్తులకు స్వామి వారి తీర్థ ప్రసాదాలు పంచిపెట్టారు. అదేవిధంగా ప్రధాన ఆలయం తో పాటు గర్భాలయం, ఆంత్రాలయం, అర్థమండపం, అనివేటి మండపం, శుభధ మండపం, స్వామి వారి బంగారు ధ్వజ స్థంభం, లను వివిధ రకాల పరిమిళ పుష్పాలతో రంగు రంగుల విద్యుత్ దీపాలతో, అరటి బొద్దెలు, మామిడి తోరణాలతో, వివిధరకాల పరిమిళ పుష్పాలతో శోభాయమానంగా అలంకరించారు. అనంతరం 108 పాలకళాశాలతో అభిషేకం నిర్వహించారు. తరువాత సిద్ధి బుద్ధి సమేతుడైన వరసిద్ధి వినాయక స్వామి వారిని వివిధరకాల పరిమిళ విదేశ పుష్పాలతో రంగురంగుల విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించిన కమధేను వాహనంపై ఉంచి కాణిపాకం గ్రామ మాడ వీధుల గుండా మంగళ వాయిద్యాలు చక్కభజనలు , కోలాటాలు, విచిత్ర వేశాలు, వివి రకాల సాంస్కృతిక కార్యక్రమాలు నడుమ అత్యంత వైభవంగా ఊరేగించారు. ఆలయంలో ఉదయం నుంచే కోలాటాలు, చేక్కభజనలు, నృత్య ప్రదర్శనలు నడుమా ఘనంగా నిర్వహించారు. ఈమేరకు ఆలయ ఈవో పెంచల కిషోర్ ఆద్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో ఆలయ ఎఈఓలు రవీంద్ర బాబు, ఎస్వీ కృష్ణా రెడ్డి, హరిమాధవ రెడ్డి,ప్రసాద్,ధనపాల్, సూపర్ డెంట్లు వాసు,కోదండ పాణి, టెంపుల్ ఇన్ స్పెక్టర్ బాలాజీ నాయుడు, చిట్టిబాబు, ఆలయ ప్రధాన అర్చకులు,ఎన్. సోమశేఖర్ ,సహాయక అర్చకులు, ధర్మేశ్వర్ గురుకుల్, గణేష్ గురుకుల్, శ్రీని వాస ఆచార్యలు, బాలసుబ్రమణ్యం, శివకుమార్, ఉన్ని కృష్ణ, రవి లతోపాటు వేదపండితులులతో పాటు ఆలయ అధికార్లు, ఆలయ సిబ్బంది, వివిధ ప్రాంతాల నుంచి తరలి వచ్చిన పలువురు భక్తులు, ఆలయ ఉభయదార్లు తదితరులు పాల్గొన్నారు.

## భారతదేశమంతట నాణ్యమైన, నమ్మకమైన
# బంగారాన్ని అందించడమే లక్ష్యం




**తిరుపతి కల్చరల్, మేజర్‌న్యూస్:** తిరుపతిలోని ఆంధ్రప్రదేశ్ గోల్డ్ జ్యువెలరీ అసోసియేషన్ కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు హాల్ మార్క్ యూనిక్ ఐడెంటిఫికేషన్ కోడ్‌పై అవగాహన కల్పించేందుకు ఏపీ బులియన్ గోల్డ్ సిల్వర్ అండ్ డైమండ్స్ మర్చంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షుడు కపిలవాయి విజయ్‌కుమార్, రాష్ట్ర చీఫ్ ఆర్గనైజర్ శాంతిలాల్ జైన్, తిరుపతి స్టేట్ వైస్ ప్రెసిడెంట్స్ కె.వి. సత్యనారాయణ జితేంద్ర కుమార్ (జిత్తు) తెలిపారు. తిరుపతిలోని ప్రైవేట్ హొటల్ నందు ఈనెల 14వ తేదీన ఆదివారం ఉదయం గంటలకు ఈ సమావేశం ప్రారంభమవుతుందని బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ డైరెక్టర్ ఆదేశాల మేరకు 26 జిల్లాలలో 70 అసోసియేషన్ల నుండి 350 మంది ఎగ్జిక్యూటివ్ బోర్డ్ మెంబర్లు మరియు జనరల్ బాడీ మెంబెర్స్ హాజరవుతారని విజయ్‌కుమార్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లో ఏపీ బులియన్ అసోసియేషన్‌కింద నిర్వహించబడుతున్న సుమారు 50వేల షాపు యజమానులకు బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్ వారు వ్యాపార లావాదేవీలు నిర్వహించేలా అవగాహన కల్పించేందుకే ఈ సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నట్లుగా కపిలవాయి విజయ్ కుమార్ మరియు శాంతి లాల్ జైన్ తెలిపారు తిరుపతి సెక్రెటరీ బాబు కిషోర్ రాజేష్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు. 2025 నవంబర్ 21, 22, 23 తేదీల్లో విజయవాడ కన్వెన్షన్ సెంటర్ నందు బి2బి జ్యువెలరీ ఎగ్జిబిషన్ నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు.

# రూ.30 లక్షల విలువగల ఎర్రచందనం స్వాధీనం

### ఒకరు పట్టుబడ్డారు ముగ్గురు పారిపోయారు

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని పోలీస్ స్టేషన్ ఆవరణంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ ప్రభాకర్ మాట్లాడుతూ మండల పరిధిలోని సుగాలి మిట్ట ప్రాంతంలోనీ నేతిగుట్లపల్లి ప్రాజెక్టు సమీపంలో కర్ణాటక కు చెందిన 2849 నెంబర్ ఇన్నోవా కార్లో 20 ఎర్రచందనపు దుంగలు తరలిస్తుండగా పుంగనూరు పోలీస్ సిబ్బంది తమిళనాడుకు చెందిన గులాబ్ జాన్ కుమారుడు సర్దార్ ను అరెస్ట్ చేశామని. ఇతనికి సహాయం చేసిన తమిళనాడు రాష్ట్రం క్రిష్ణగిరి కి చెందిన మణివన్నన్, తిరుమన్నామలైకి చెందిన రవి కుమార్, కర్ణాటక రాష్ట్రానికి చెందిన హొషకోటకు చెందిన సయ్యద్ అరీఫ్‌లు పారిపోయారని, ఈ దుంగల విలువ 33లక్ష రూపాయలని, దుంగల బరువు 660 కేజీలు ఉన్నదని తెలిపారు.



# ఏపీ టూరిజం డైరెక్టర్‌గా మునిరత్నం



**తిరుపతి, మేజర్‌న్యూస్:** వడమాలపేట మండల పరిధిలోని పత్తిపుత్తూరుకు చెందిన సీనియర్ టీడీపీ నాయకులు సీగే.మునిరత్నం ను ఏపి టూరిజం డైరెక్టర్‌గా నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన మాట్లాడుతూ తనకు అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు, ఎమ్మెల్యే భానుప్రకాష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. టూరిజం శాఖ అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలియజేశారు.


## జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116


# శ్రీవారి బ్రహ్మోత్సవాలకు వైభవంగా ఏర్పాట్లు

### టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు

**తిరుమల, మేజర్‌న్యూస్:** సెప్టెంబర్ 24 నుండి అక్టోబర్ 2వ తేది వరకు నిర్వహించనున్న శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలకు అంగరంగవైభవంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు తెలియజేశారు. టీటీడీ ఈఓ అనిల్‌కుమార్ సింఘాల్, అదనపు ఈఓ సి.హెచ్.వెంకయ్య చౌదరితో కలిసి ఆదివారం సాయంత్రం శ్రీవారిఆలయ మాడవీధుల్లో జరుగుతున్న బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను చైర్మన్ తనిఖీ చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. చైర్మన్ మీడియాతో మాట్లాడుతూ శ్రీవారి బ్రహ్మోత్స వాలను ప్రతిష్టాత్మకంగా తీసుకుని బ్రహ్మాండమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా వచ్చిన ప్రతి భక్తుడు వాహన సేవలను తిలకించేందుకు వీలుగా ఏర్పాట్లు చేస్తున్నామ న్నారు. విద్యుత్ అలంకరణపై ప్రత్యేక దృష్టి పెట్టి ఆకర్షణీయంగా తీర్చిదిద్దుతున్నామన్నారు. తిరుమలలో 35 ఎల్‌ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేసి వాహన సేవలను తిలకించేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ సీవీఎస్వో మురళీకృష్ణ, సిఈ సత్య నారాయణ, ఈఈ సుబ్రహ్మణ్యం, డిప్యూటీ ఈవోలు లోకనాథం, రాజేంద్ర కుమార్, సోమన్నారాయణ ఇతర అధికారులు పాల్గొన్నారు.






## విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో చిత్తూరు జిల్లాలోని కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.

**పూతలపట్టు నియోజకవర్గం :**
1.బంగారుపాళ్యం, 2.పూతలపట్టు

**కుప్పం నియోజకవర్గం :**
1. రామకుప్పం.

**పలమనేరు నియోజకవర్గం :**
1.గంగవరం, 2.బైరెడ్డిపల్లి

**గంగాధర నెల్లూరు నియోజకవర్గం :**
1.గంగాధర నెల్లూరు

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116

# పోలేరమ్మ జాతర అట్టర్ ఫ్లాప్ అని.. సక్సెస్ మీట్ పెట్టుకోండి..

## వెంకటగిరి నియోజకవర్గ పిఒసి గూడూరు వెంకటేశ్వర్లు

**వెంకటగిరి మేజర్ న్యూస్** దక్షిణ భారతదేశం లోనే ప్రసిద్ధి చెందిన వెంకటగిరి గ్రామశక్తి శ్రీ పోలేరమ్మ అమ్మవారి జాతరలో ఈ ఏడాది ఆది నుంచి అపస్రుతులు వైఫల్యాలతో అట్టర్ ఫ్లాప్ జాతరగా నిర్వహించి జాతర విజయవంతం చేశామని సంబరాలు చేసుకోవడం సమంజసం కాదని వెంకటగిరి నియోజకవర్గ పిఒసి గూడూరు వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఆదివారం ఆయన కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గూడూరు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గత వైసిపి హయాంలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వెంకటగిరి జాతరను రాష్ట్ర పండుగ ప్రకటించి ప్రభుత్వం జాతరకు ప్రత్యేక నిధులను మంజూరు చేయించే వెసులుబాటు కల్పించారన్నారు. వైసిపి హయాంలో జాతర రాబడి రూ 30 లక్షలు రూపాయలు వస్తే ఈ ఏడాది రూ 23 లక్షలకి పడిపోయిందని జనసేన పిఒసి గూడూరు వెంకటేశ్వర్లు తెలిపారు. ఒక్కో ఎమ్మెల్యే 100 మందితో విఐపి దర్శనాలకు వచ్చి టిడిపి నాయకులకు మాత్రమే జాతరగా మార్చేశారని వెంకటగిరి నియోజకవర్గ పిఓసి గూడూరు వెంకటేశ్వర్లు వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. శాంతి సంఘం సమావేశంలో విఐపి లకు ఐదు మందితో మాత్రమే దర్శనానికి అవకాశం కల్పిస్తామని ఎమ్మెల్యే కురుగొండ్ల ఇచ్చిన మాటను తుంగలో అధికారులు తుంగలో తొక్కారని ఆయన అన్నారు. వృద్ధులు, చిన్నారులు, వికలాంగుల కోసం ప్రత్యేక క్యూ లైన్ ఏర్పాటు చేయకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడ్డారని అధికారుల తీరుని గూడూరు విమర్శించారు. వైసిపి అధికారంలో ఉన్నప్పటికీ నుంచి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నేటి జాతర వరకు గొల్లగుంట కుటుంబానికి పోలేరమ్మ జాతరను అప్పగించడం దారుణమని తీవ్రంగా ఖండించారు. టిడిపి, జనసేన, బిజెపి పార్టీలలో దేవస్థానం కమిటీ చైర్మన్ స్థాయి నాయకుడు ఎవరూ లేరా అని కూటమి నాయకులను వెంకటగిరి నియోజకవర్గ పిఓసి గూడూరు వెంకటేశ్వర్లు నీలదీశారు. తనకు ఊహ తెలిసినప్పటి నుండి ఈ ఏడాది జాతరలో జరిగిన వైఫల్యాలు, సాంప్రదాయాలను అగౌరవపరచడం వంటి సందర్భాలు ఎన్నడూ చూడలేదన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాలకు లోబడి నియోజకవర్గంలో కష్టపడి టిడిపి విజయానికి శాయశక్తులా పనిచేశామని, అయితే జాతరలోఎక్కడా తమకు ప్రాధాన్యత ఇవ్వలేదని గూడూరు వెంకటేశ్వర్లు ఆరోపించారు. వైసిపి హయాంలో పోలేరమ్మ దేవస్థానం చైర్మన్ గా పనిచేసిన గొల్లగుంట మురళీ కృష్ణ టిడిపి కూటమి హయాంలో కూడా పోలేరమ్మ దేవస్థానం చైర్మన్ గా నియమించడం అంటే టిడిపి, జనసేన, బిజెపి నాయకులను అవమానించారని గూడూరు అసంతృప్తి వ్యక్తం చేశారు. జాతరలో ఆ కుటుంబ సోదరులను అమ్మవారి రథంపై కూర్చోబెట్టి మొత్తం జాతరనే ఆ కుటుంబానికి దారాదత్తం చేయడం సిగ్గుచేటని గూడూరు అన్నారు. స్థానిక ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ జాతరను ఎంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని అనుకున్నా ఆయన చుట్టూ ఉండే దుష్టశక్తులు తప్పు దోవ పట్టించి జాతర అట్టర్ ఫ్లాప్ కావడానికి కారకు లయ్యారని గూడూరు వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. దశాబ్దాలుగా దేవస్థానం ఈవోగా కొనసాగుతున్న శ్రీనివాసులు రెడ్డిని మార్చకపోవడం ఏమిటన్నారు. పోలేరమ్మ జాతరకు సంబంధించి ఆదాయం వ్యయం వివరాలడిగితే నోటీసులు పంపించి ఫలానా సెక్షన్ ప్రకారం జమా ఖర్చులు ఇవ్వమని చెప్పే దేవాదాయ శాఖ అధికారులు భక్తుల నుంచి ఏ సెక్షన్ ప్రకారం విరాళాలు స్వీకరిస్తున్నారో చెప్పాలన్నారు. జాతర చాటు నుంచి ఘటోత్సవం,అమ్మవారి విరూపం వరకు సంప్రదాయాలకు తిలోదకాలు ఇచ్చారని, జాతరలో వెంకటగిరి రాజాలకు దక్కాల్సిన ప్రాధాన్యాన్ని ఇవ్వలేదని గూడూరు వెంకటేశ్వర్లు విమర్శించారు. పోలీసులు, రెవెన్యూ వంటి డ్యూటీలో ఉన్న అధికారులు తమ కుటుం బాలతో పాటు తెలిసిన వాళ్ళను కూడా రాజమార్గంలో ఉచితంగా అమ్మవారి దర్శనానికి పంపుతుంటే రూ 300 టికెట్ కొనుక్కొని క్యూలో దర్శనానికి వేచి ఉన్న భక్తులు పోలీసులతో వాగ్వివాదానికి దిగడం తప్ప ఏమి చేయలేని పరిస్థితి ఎదుర్కొన్నారని గూడూరు అన్నారు. జాతర ముందు నిర్వహించిన సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ మాట్లాడుతూ ఎమ్మెల్యేలు మాజీ ఎమ్మెల్యే లకు ఐదు మందితో మాత్రమే దర్శనం కల్పిస్తామని చెప్పిన మాటను స్థానిక దేవాదా యశాఖ అధికారులు తుంగలో తొక్కి ఒక్కో ఎమ్మెల్యే తో సుమారు 150 మంది వరకు వీఐపీ దర్శనాలను కల్పించి జాతర ఆదాయానికి గండి కొట్టారని ఆరోపించారు. వృద్ధులకు చిన్నారుల తల్లిదండ్రులకు ప్రత్యేక క్యూ లైన్ ఏర్పాటు చేయలేని అధికారులు టిడిపి నాయకులకు మాత్రం ప్రత్యేక దర్శనాలను కల్పించి భక్తుల మనోభావా లను దెబ్బతీశారని విమర్శించారు. వైసిపి హయాంలో నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో జాతర అన్ని వర్గాలను ఆకట్టుకుందని ఇప్పటికీ పోలేరమ్మ భక్తుల్లో ఉందన్నారు. ఆయన సొంత నిధులు రూ 1.50 లక్షలతో టిక్కెట్లు కొని వీఐపీలకు మీడియాకు ఇచ్చి ప్రత్యేక దర్శనా లు చేయించారని, నేడు దేవాదాయ శాఖ అధికారులు విఐపి పాసులు రద్దు అని ప్రకటించి, బోగస్ ఐడి కార్డుల ను ప్రోత్సహించి కుటుంబాలకు కుటుంబాలు విఐపి దర్శనం కల్పించడం వలన దేవస్థానం ఆదాయం భారీగా పడిపోయిందని ఆరోపించారు. ఏడాదిపాటు అమ్మవారి దేవస్థానం వార్తలు కవర్ చేసే స్థానిక మీడియా, అమ్మవారి సేవకు సహకారం అందించే డోనర్లకు మొండి చేయి చూపించి టిక్కెట్లు కొనుక్కొని దర్శించు కోవాలన డం ఏమిటన్నారు. ఆర్టీసీ సైతం అనంతపురం సూపర్ సిక్స్ సభకు బస్సులను మళ్లించి పోలేరమ్మ జాతరకు వచ్చే భక్తులను పట్టించుకోలేదని విమర్శించారు. 300 దర్శన టికెట్ తీసుకున్న భక్తులకు అరకొరగా ప్రసాదం అమ్మవారి పసుపు కుంకుమ ఇచ్చి చేతులు దులుపుకున్నా రన్నారు. అమ్మవారి ఊరేగింపుకు హైడ్రాలిక్ రథాన్ని సమకూరుస్తామన్న పెద్దల మాటలు ఏమయ్యాయని గూడూరు వెంకటేశ్వర్లు ప్రశ్నించారు.



# గాడిచర్ల హరి సర్వోత్తమరావు జయంతి వేడుకలు



**పలమనేరు మేజర్ న్యూస్** గాడిచర్ల హరి సర్వోత్తమరావు జయంతి వేడుకలు గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలు పలమనేరు సెప్టెంబర్ 14: దీక్ష గ్రంథాలయ ఉద్యమ పితామహులు గాడిచర్ల హరిసరోత్తమ రావు సేవలు మరిచిపోలేనివి."గ్రంథాలయాలు ఉత్తమ సమాజ నిర్మాణానికి పునాదులు" గ్రంథాలయాల స్థాపనకు విస్తరణకు అభివృద్ధికి విశేషంగా కృషిచేసిన వారిలో ముఖ్యులుగాతొలితరం దేశభక్తి నాయకులుగా స్వాతంత్ర్య సమరయోధులుగా ఉత్తమ పత్రికా సంపాదకులుగా గ్రంథాలయ పితామహులు గాడిచర్ల హరి సర్వోత్తమరావు సమాజానికి బహుముఖీనా సేవ చేశారని రచయితలు సి బాలకృష్ణమూర్తి, దోర్నాదుల సిద్ధార్థ ,గ్రంథాలయ అధికారి హేమ కుమార్ అన్నారు. చిత్తూరు జిల్లా పలమనేరు ప్రభుత్వ శాఖా గ్రంథాలయంలో జరిగిన గాడిచర్ల హరి సర్వోత్తమరావు జయంతి వేడుకలకు రచయితలు, పాఠకులు పెద్దసంఖ్యలో హాజరయ్యారు.మరో గ్రంథాలయ ఉద్యమంలో భాగంగాఇటీవల పలమనేరులో నిర్వహించిన పుస్తకంతో నడక కార్యక్రమం ద్వారా ప్రజలకు గ్రంథాలయాల ప్రాముఖ్యతను తెలియజేయడం జరిగిందని తెలిపారు. గ్రంథాలయాలను బలోపేతం చేసుకోవాలని పాఠకులను గ్రంథాలయాలకు చేరువ చేయాలని పిల్లలకు చిన్నప్పటినుండే పుస్తకపఠనం పట్ల ఆసక్తిని కలుగజేయాలని సంచార గ్రంథాలయాలను ఏర్పాటు చేసుకోవాలని ఈ సందర్భంగా రచయితలు అభిప్రాయపడ్డారు. విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసానికి, పోటీ పరీక్షలకు సంబంధించిన అన్ని రకాల పత్రికలు,పుస్తకాలు గ్రంథాలయంలో అందుబాటులో ఉన్నట్లు గ్రంథాలయ అధికారి హేమకుమార్ తెలిపారు. ప్రస్తుతానికి గ్రంథాలయంలో ఇరవై వేల పుస్తకాలు పాఠకులకు అందుబాటులో ఉన్నాయని, రెండువేల మందికి పైగా సభ్యత్వం కలిగి ఉన్నారని ఆయన తెలిపారు. జిల్లా రైతు నాయకులు ఉమాపతి,రచయితలు తొండవాని గోపీనాథ్, శ్రీపురం సీతారామయ్య, మల్లిచెట్ల దేవేంద్ర, నందగోపాల్, తొండవాని సురేంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# విశ్వకర్మ జయంతిని జయప్రదం చేయండి




**కుప్పం, మేజర్ న్యూస్:** కుప్పం పట్టణంలోని విశ్వబ్రాహ్మణ కమ్యూనిటీ భవనంలో ఈనెల 17వ తేదీన జరగబోవు విశ్వకర్మ జయంతి వేడుకలను జయప్రదం చేయాలని కుల సంఘం ప్రధాన కార్యదర్శి సత్యరాజ్ కోరారు. ఆదివారం కమ్యూనిటీ భవనం నందు విశ్వబ్రాహ్మణ కులస్తులు అధ్యక్షులు సంతోష్ ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా కుల సంఘం ప్రధాన కార్యదర్శి ఎన్నిక జరిగిందని, ఈ ఎన్నికల్లో సత్యరాజ్ ను కుల సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు తెలిపారు. అనంతరం నూతన ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ముందుగా తనను నమ్మి ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్న కుల పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. తన పదవీ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తూ, కుల సభ్యుల అభ్యున్నతికి కృషి చేస్తానని తెలిపారు. అలాగే ఈ 17వ తేదీన బుధవారం రోజు విశ్వకర్మ జయంతి పర్వదినాన్ని కుల సంఘం తరఫున ఘనంగా నిర్వహించడానికి కుల సభ్యులు నిర్ణయించారు. విశ్వకర్మ జయంతి వేడుకలలో భాగంగా బుధవారం ఉదయం 9 గంటలకు కమ్యూనిటీ భవనం నందు ప్రత్యేక పూజలతో పాటు హెూమాది కార్యక్రమాలతో పాటు మధ్యాహ్నం సహపంతి భోజన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నట్టు తెలిపారు. కావున నియోజకవర్గంలోని విశ్వబ్రాహ్మణ కులస్తులు ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నూతన ప్రధాన కార్యదర్శి కోరారు. ఈ కార్యక్రమంలో కుల పెద్దలు మునిరత్నం ఆచారి, కన్నన్ ఆచారి, రామలింగం ఆచారి, సదాశివ ఆచారి తదితర కుల సభ్యులు పాల్గొన్నారు.

# జాతీయ మహిళా సాధికారత పార్లమెంటు శాసనసభ సదస్సుకు విచ్చేసిన ప్రముఖులు

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్ :**తిరుపతి వేదికగా జాతీయ మహిళా సాధికారత సదస్సు ప్రారంభమైంది. ఈ సదస్సుకు హాజరైన లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా , రాజ్యసభ ఉపాధ్యక్షుడు హరివంశ్ కి స్వాగతం పలికిన పార్లమెంటరీ మహిళా సాధికారత కమిటీ అధ్యక్షురాలు డి. పురందేశ్వరి, ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ సి. అయ్యన్నపాత్రుడు, ఉప సభాపతి రఘురామ కృష్ణంరాజు, ఆంధ్రప్రదేశ్ ఆర్థిక శాసనసభ వ్యవహారాల శాఖ మాత్యులు పయ్యావుల కేశవ్, రాష్ట్ర మహిళా సంక్షేమకమిటీ చైర్పర్సన్ గౌరు చరితారెడ్డి, ఆంధ్రప్రదేశ్ శాసన వ్యవస్థ సెక్రటరీ జనరల్ ప్రసన్న కుమార్ సూర్య దేవర,రాష్ట్ర హెూమ్ మినిస్టర్ వంగలపూడి అనిత, రాష్ట్ర బీసీ వెల్ఫేర్ మరియు చేనేత జౌలి శాఖల మంత్రి సవిత, రాష్ట్ర స్త్రీ,శిశు సంక్షేమ,గిరిజన శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి, తిరుపతి, చిత్తూరు పార్లమెంట్ సభ్యులు, జిల్లా కలెక్టర్ డా.వెంకటేశ్వర్ తిరుపతి, శ్రీకాళహస్తి, చంద్రగిరి, పూతలపట్టు, వెంకటగిరి,చిత్తూరు, నగరి,సూళ్లూరుపేట, ,గూడూరు ఎమ్మెల్యేలు. తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్. మౌర్య,ఈ కార్యక్రమంలో పాల్గొన్నవివిధ రాష్ట్రాల డెలిగేట్లు, రాప్తాడు,ఆళ్లగడ్డ,కడప జిల్లాల ఎమ్మెల్యేలు,అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఏపిఐఐసి డైరెక్టర్‌గా నియమితులైన ప్రేమాకుమార్‌కు అభినందనల వెల్లువ

**కుప్పం, మేజర్ న్యూస్:** కుప్పం ప్రియతమ నాయకుడు అభినవ భగీరథుడు నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ ఏపిఐఐసి ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ ( డైరెక్టర్‌గా మల్లానూరు ప్రేమ్ కుమార్ ను నియమిస్తు ఉత్తర్వులతో అయన కృషి, అంకితభావం, మరియు ప్రజలతో కలసికట్టుగా ముందుకు నడిపించే నాయకత్వ లక్షణాలు ఈ బాధ్యతకు మీను అర్హులుగా నిలబెట్టాయని . ఈ కొత్త పదవిలో ప్రజలకు యువతకు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పరిశ్రమల అభివృద్ధికి, యువతకు ఉద్యోగావకాశాల కల్పనకు, మరియు కొత్త పెట్టుబడులు ఆకర్షించడానికి ఎంతో తోడ్పడతాయని అలాగే అయన విజన్‌తో పరిశ్రమల రంగం మరింత అభివృద్ధి చెంది, కొత్త ప్రయాణంలో మీకు మరెన్నో విజయాలు దక్కాలని అయన నియమిస్తు ఉత్తర్వులు ఇవ్వడం తో పార్టీ శ్రేణులు, అభిమానులు, శ్రేయోభిలాసులు అతనికి శుభాకాంక్షలు, అభినందనలుఅందిస్తూ ఆకాంక్షిస్తున్నారు.



# ఏనుగులు పంటపొలాలపై రాకుండా సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలి

## జిల్లా రైతు నాయకులు ఉమాపతి నాయుడు డిమాండ్



**పలమనేరు మేజర్ న్యూస్** చిత్తూరులో ఏఐ.కేయం.యస్. రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యుల సమావేశంలో జిల్లా అధ్యక్షులు ఉమాపతి నాయుడు మాట్లాడుతూ....అటవి సమీప ప్రాంతాల్లో ఏనుగుల దాడులను అరికట్టేందుకు సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటుకు ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకోవాలని జిల్లాలో వ్యవసాయంపై ఆధారపడి సుమారు మూడు లక్షలా నలభై వేల మంది రైతులు శ్రమజీవులుగా జీవిస్తున్న నేపథ్యంలో అటవి సమీపంలోని అనేక ప్రాంతాల్లో ఏనుగుల దాడుల వలన పంటనష్టాలతోపాటు ప్రాణ నష్టాలు కూడా ఏళ్ళతరబడి ఇప్పటికీ జరుగుతున్నాయని. ప్రస్తుతం అటవి సమీపంలోని చాలా ప్రాంతాల్లో సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటు చేయకపోవడంతో ఏనుగులు పంటపొలాలపై ప్రవేశించి పంటనష్టాలతో పాటు ప్రాణ నష్టాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. ప్రస్తుత ప్రభుత్వం వీటి కొరకు ఇస్తున్న పంట నష్ట పరిహారం కానీ ఏనుగుల వలన మరణించినలేక గాయపడిన వారికి ప్రస్తుతం ఇస్తున్న నష్టపరిహారం ఎక్కడికి సరిపోదు ఈ పరిహారాన్ని ఇంకా మరింతగా పెంచాలని అన్నారు.అటవి సమీపాన గల ప్రాంతాల్లో ఏనుగుల దాడుల వలనపంటనష్టాలతోపాటు వ్యవసాయ పొలాల వద్ద నివాసముంటున్నఇళ్ళను పశువుల షెడ్డును ధ్వంసం చేయడమే కాకుండా మూగజీవాలను సైతం లెక్కచేయక చంపేస్తున్నాయి. వీటిని తరిమెందుకు ప్రయత్నిస్తున్న అటవి శాఖ అధికారులు.ట్రాకర్స్. రైతులపై కూడా ఏనుగులు క్రూరాతి క్రూరంగా తిరగబడి ఇప్పటికీ ఎంతోమందిని పొట్టన పెట్టుకున్నాయి. మరికొందరు బలమైన గాయాలతో ఆసుపత్రులలో చేరి ఇప్పటికీ కోలుకోలేని పరిస్థితిలో ఉన్నారు.వీళ్ళే కాకుండా లెక్కలేనన్ని మూగజీవాలను సైతం లెక్కచేయక చంపేస్తున్నాయి. ఇవే కాకుండా వ్యవసాయ పరికరాలు బోరుపైపులను కూడా ధ్వంసం చేసి నష్టం కలిగిస్తున్నాయి.రైతులు పంట పెట్టుబడులకు లక్షలాది రూపాయలు అప్పులు చేసి వేసిన పంటలపై పగటిపూట వేలకొలది కోతుల బెడదలు రాత్రిపూట గుంపులవారిగా ఏనుగులతోపాటు అడివి పందుల బెడదలతో వేసిన పంటలు చేతికిందక పూర్తిగా నష్టపోతున్నారు.కొన్ని ప్రాంతాల్లో అడివి జంతువుల బెడదల పోరుకు తట్టుకోలేక ఈ వ్యవసాయమే మాకు వద్దని బీడు భూములుగా వదిలేస్తున్నారు. రైతులకు పంటలే వారి కుటుంబజీవనాధారం.రైతులు రిటైర్మెంట్ లేకుండా నిరంతరం అలుపెరుగక కాయకష్టంతో అష్టకష్టాలు పడి అప్పులు చేసి పంటలు వేస్తే ఆ పంట చేతికొచ్చేసమయాన ఏనుగులదాడులు. కోతులు. మరోపక్క అడవి పందులు.జింకలు వీటివలన ఏళ్ళ తరబడి పూర్తిగా నష్టపోయి అప్పులపాలై అలమటిస్తున్నారు. పంటపెట్టుబడుల కోసం తీసిన అప్పులకు వడ్డీలు కూడా కట్టలేక కొందరు మనోవేదనకు గురై ఆత్మహత్యకు పాల్పడుతారు.ఇలాంటి నేపథ్యంలో ప్రభుత్వం స్పందించి ఏనుగుల వలన జరిగే పంటనష్టాలకు ఇస్తున్న నష్టపరిహారాన్ని ఏనుగుల తోపాటుగా అడివి జంతువులన్నిటికి వర్తింపజేయాలి.అడవి సమీపంలోని ప్రాంతాల్లో అడవి జంతువుల బెడదలు ఎక్కువగా ఉన్న ప్రాంతాలను గుర్తించి అలాంటి చోట రైతుల పంటపొలాలపై ఏనుగులు రాకుండా అటవి సమీపాన గల వ్యవసాయ పొలాలకు ఇద్దరు ముగ్గురు రైతులు కలిసి సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటుకు అటవి శాఖ అధికారుల ఆమోదమేరకు వంద శాతం పూర్తి సబ్సిడీతో సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి అటవి సమీపాన గల రైతులతోపాటు పంటలకు పూర్తి రక్షణ కల్పించాలని.అదేవిధంగా అడవి సరిహద్దుల్లో ఏనుగులతోపాటు అడివి జంతువులు పంటపొలాలపై రాకుండా గట్టి చర్యలు తీసుకోవాలని ఈ విషయాన్ని ముఖ్యమంత్రి నుంచి ప్రజాప్రతినిధులకు జిల్లా అధికారులకు కూడా ఏళ్ళతరబడి అనేక సార్లు తెలియపరుస్తూనే వున్నాము.కానీ పెండింగులో ఉన్న అటవి ప్రాంతాల్లో సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటు చేపట్టలేదు.కావున ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఇప్పటి వరకు పెండింగులో ఉన్న పలమనేరుకు సమీపంలోని కుంకీ ఏనుగుల ప్రాజెక్టు పక్కన ఇందిరానగర్ కాలనీ నుంచి.గుడి యాత్తం రోడ్డు మీదుగా కాలవపల్లి చెక్ పోస్ట్ కు అవతల చెత్త పెంట గ్రామం వరకు సోలార్ ఫెన్సింగ్ వెంటనే ఏర్పాటు చేయాలని.ఇదేవిధంగా పెండింగులో ఉన్న అనేక ప్రాంతాల్లో కూడా వెంటనే సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని కోరారు. జిల్లాలో పంటనష్టాలతోపాటు రైతులు.మూగజీవాలు చనిపోతే అంతంత మాత్రమే ఇలాంటి వాటికి ప్రభుత్వం ఇస్తున్న పరిహారం (కొండంత నష్టానికి ఇస్తున్నది గోరంత పరిహారం) ప్రస్తుతం ఇస్తున్న పరిహారం ఎక్కడికి సరిపోదు.పలమనేరుకు సమీపంలో కుంకీ ఏనుగుల కొరకు ప్రాజెక్టు నిర్మాణానికి వీటి మౌళిక సదుపాయాల కొరకు ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు పెడుతున్నారు.కానీ రైతులు నిరంతరం అలుపెరుగక అష్టకష్టాలు పడి దేశ ప్రజానికానికి మూడు పూటలా అన్నం పెట్టి ఆదుకునే అన్నదాతలపై కనికరం చూపని ప్రభుత్వం చాలీచాలని పరిహారంతో ఏదో కొంత ఇచ్చి మేము రైతులకు ఇచ్చామని చేతులు దులపుకుంట్టున్నారే కానీ నష్టమైన రైతులకు సరిపడు పరిహారం మాత్రం అందడంలేదు.ప్రస్తుత పంటపెట్టుబడులు.కూలీల రేట్లు భారీగా పెరిగాయి. ఈ నేపథ్యంలో పంటపెట్టుబడులకు అనుగుణంగా పంటలవారీగా మార్కెట్ రేటు ప్రకారం నష్టపరిహారం ఇస్తే రైతులు పంటలకు పెట్టిన కష్టానికి తగిన ప్రతిఫలం ఉంటుందని ఆయన అన్నారు.వీటి నివారణ కోసం గతంలో కోట్లాది రూపాయలు ఖర్చు చేసి అటవి సమీపాన కొన్ని చోట్ల కందకాలు తీశారు. కొన్ని చోట్ల సోలార్ ఫెన్సింగ్ వేశారు. అవన్నీ ఎప్పుడో పూర్తిగా పాడైపోయాయి మళ్ళీ కోన్ని చోట్ల కందకాలు తీయడం కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేసి కొన్ని ప్రాంతాల్లో మాత్రమే కందకాలు తీశారు. కానీ బండరాళ్లు ఉన్న ప్రాంతాలలో అలాగే వదిలేశారు.అలాంటి చోట ఏనుగులు యదావిధిగా వేస్తునే వున్నాయి.రైతులు నష్టపోతూనే ఉన్నారు.వీటి కొరకు అప్పటి ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టి కాంట్రాక్టర్లు లాభపడినారే గానీ రైతులకు మాత్రం ఎలాంటి ప్రయోజనం లేదు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ప్రస్తుతం ఇస్తున్న నష్టపరిహారాన్ని మరెంత పెంచి పెండింగులో ఉన్న ప్రాంతాలను గుర్తించి అలాంటి చోట వెంటనే సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటు చేపట్టి జిల్లాలోని అడవి ప్రాంతంలోని రైతులకు ఏనుగులతోపాటు అడివి జంతువుల బారినుండి పూర్తి రక్షణ కల్పించి రైతాంగానికి ప్రాధాన్యత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.

# ఉచిత వైద్య శిబిరంకు విశేష స్పందన




**కుప్పం,మేజర్ న్యూస్:** కుప్పం నియోజకవర్గం, గుడిపల్లి మండలం ఓ ఎన్ కొత్తూరు పంచాయతీలో తల్లిహగ్రహారం జడ్.పి.హెచ్ హైస్కూల్ నందు కుప్పం శ్రీ ప్రియా నర్సింగ్ హోమ్ హాస్పిటల్ డాక్టర్ సుధీర్ ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ శిబిరం నందు 350 పైగా ప్రజలు పాల్గొన్నారు. ఇందులో 30 మంది కి పైగా పై చికిత్సల కోసం సిఫార్సు చేయడం జరిగిందని తెలిపారు. ఈ శిబిరంలో డాక్టర్స్ వైద్య బృందం డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ లక్ష్మీ, డా. సౌరబ్ కుల్కర్ణి, డా. సుబ్బారెడ్డి, డా. ప్రశాంత్, డా. సూర్య, పిఆర్ఓ ఎస్. లక్ష్మణ్ మరియు నర్సింగ్ సూపర్డెంట్ సుశీల వైద్య బృందం ఓ.యన్ కొత్తూరు పంచాయతీ ప్రజలే కాకుండా చుట్టుపక్కన ఉన్న తమిళనాడు రాష్ట్రం ప్రజలు కూడా ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాజీ గుడిపల్లి మండలం జెడ్పీటీసీ బెటప్ప నాయుడు, బిజెపి అధ్యక్షుడు టి.రామచంద్రుడు, శ్రీనివాసులు నాయుడు, సత్యప్ప నాయుడు, దేవరాజు, లోకేష్ నాయుడు, హంసగిరి, అశోక్, శర్వాణ, రవీంద్ర నాయుడు, బాబు తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే అమర్ సంతాపం

**పలమనేరు మేజర్ న్యూస్** గంగవరం మండలం తాళప్పల్లి ఏడూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ వార్డ్ మెంబర్ రాజారెడ్డి గారి తండ్రి వెంకటరమణ రెడ్డి మృతికి పలమనేరు శాసన సభ్యులు అమరనాథ రెడ్డి తన సంతాపాన్ని తెలియజేశారు. వృద్ధాప్య సమస్యతో బాధపడుతూ వెంకట రమణ రెడ్డి మృతి చెందడంతో ఆయన భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళు లులర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబీకులను ఆయన పరామర్శించారు. ఈ సంతాప కార్యక్రమంలో ఆయనతో పాటు మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రతాపరెడ్డి తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# నేనేరమ్మ ఆలయంలో పూజలు

**కార్వేటి నగరం (మేజర్ న్యూస్):** కార్వేటినగరం మండలం డిఎం పురం పంచాయతీ పాతదేరాకండిగా సమీపం నేనే రమ్మ గుంట వద్ద వెలసిన నైనేరమ్మదేవస్థానం నందు ఆదివారం ప్రత్యేక పూజా నిర్వహించారు. ఉభయదారులుగా నింద్ర మండలం కావనూరు గ్రామస్తులైన శ్రీనివాసులు మరియురాజేశ్వరి వ్యవహరించిరి. పూజ అనంతరం తీర్థప్రసాదాలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాబు, తిరుమలయ్య, భాస్కర్ హరినాథ్ రాజు వాసు బొబ్బిలి. ప్రకాష్ సుబ్రహ్మణ్యం ఆర్మీ పూజా తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ముగిసిన జాతీయ శిబిరం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్న్యూస్:** శ్రీపద్మావతి మహిళా వర్సిటీ గణాంక శాస్త్ర విభాగం, ఇండియన్ సొసైటీ ఫర్ ప్రాబబిలిటీ అండ్ స్టాటిస్టిక్స్, ఎస్వియూ స్టాట్ అలుమ్నీ సంయుక్త ఆధ్వర్యంలో నలంద నగర్‌లోని ఐఎస్‌పీఎస్ డేటాసైన్స్ సెంటర్ జరిగిన స్టాటిస్టికల్ లెర్నింగ్ అండ్ డేటా సైన్స్- ఫౌండేషన్స్ అండ్ అప్లికేషన్స్ జాతీయ శిబిరం ఆదివారం ఘనంగా ముగిసింది. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ కస్టమ్స్ నెల్లూరు సి.విజయభాస్కర్, మాజీ జాయింట్ డైరెక్టర్, డైరెక్టరేట్ ఆఫ్ ప్లానింగ్, స్టాటిస్టిక్స్, ఎవాల్యుయేషన్, గోవా, స్టాట్ అలుమ్నీ డా. వై.దుర్గాప్రసాద్, మాజీ డైరెక్టర్, ఎకనామిక్స్ అండ్ స్టాటిస్టికల్ సర్వీసెస్ నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఎస్వియూ గణాంకశాస్త్ర స్థాపక ఆచార్యులు ప్రొ.ఎం.పి.శాస్త్రి జయంతి వేడుకలు నిర్వహించారు. ముగింపు కార్యక్రమం లో నిర్వాహక కార్యదర్శి డాక్టర్ ఎం.శివ పార్వతి ఐదు రోజుల చర్చలపై వివరణాత్మక నివేదికను సమర్పించారు. సెషన్లు స్టాటిస్టికల్ సైన్స్ మౌలి కాలు, మెషిన్ లెర్నింగ్, డేటా మైనింగ్, సిగ్నల్ ప్రాసెసింగ్, ఎన్ట్రోపీ, యాక్చూరియల్ సైన్స్, నేచురల్ లాంగ్వేజ్ ప్రాసెసింగ్, పోర్ట్‌ఫోలియో ఆప్టిమైజేషన్, ఏఐ అంతరశాఖ అనువర్తనాలు వంటి విస్తృత అంశాలను గురించి తెలియజేశారు. దేశవ్యాప్తంగా వివిధ విశ్వవిద్యాలయాలు, ఐఐటి, నీట్, ఐఎస్ఐ పరిశోధనా సంస్థల నుండి అధ్యాపకులు, పరిశోధకులు, నిపుణులు వారి జ్ఞానాన్ని పంచుకున్నారు. సర్టిఫికెట్లు ప్రధానం చేశారు.

# కార్వేటినగరం మండలాన్ని తిరుపతి జిల్లాలో చేర్పించాలి



**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటి నగరం మండలాన్ని తిరుపతి జిల్లాలో చేర్చాలని ఉద్దేశంతో అఖిలపక్ష సమావేశం నిర్వహించబడినది. భౌగోళికంగానూ అత్యంత దగ్గరగా ఉండడమే కాకుండా, సామాజికపరంగానూ ఆర్థిక పరంగాను, వ్యాపార, విద్య ,ఉద్యోగ ఆరోగ్య పరంగా గత ఎన్నో దశాబ్దాలుగా కార్వేటినగరం మండలం ప్రజలు తిరుపతి పై ఆధారపడి జీవనోపాధి సాగించుచున్నారు. కార్వేటినగరం మండలాన్ని తిరుపతి జిల్లాలో చేర్చాలి అనే నినాదాన్ని మన ప్రియతమ ముఖ్యమంత్రివర్యులు మాన్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు దృష్టికి బాదుడే బాదుడు కార్యక్రమం సమయంలో తీసుకెళ్లడం జరిగింది. ఈ విషయంగా వారు సానుకూలంగా స్పందిస్తూ కార్వేటి నగరానే కాకుండా వెదురు మండలాన్ని కూడా తిరుపతి జిల్లాల్లో చేరుస్తామని హామీ ఇచ్చారు. వారు ఇచ్చిన హామీ ప్రకారమే వెదురుకుప్పం మండలాన్ని తిరుపతి జిల్లాలో చేర్చే విధంగా పనులు చేపట్టడం జరిగింది. కానీ కార్వేటి నగరాన్ని తిరుపతి జిల్లాల్లో చేర్చే విధంగా చర్యలు తీసుకోవాలని అభ్యర్థిస్తూ అఖిలపక్ష సమావేశాన్ని ఈరోజు నిర్వహించడం జరిగింది. కార్వేటి నగరము భౌగోళికంగా మరియు నైసర్గికంగా తిరుపతికి దగ్గరలో ఉండి, తుడా పరిధిలో వున్న కార్వేటినగరం మండలాన్ని తిరుపతి జిల్లాలో చేర్చాలని కోరుకోవడం మా నైతిక హక్కు. కార్వేటినగరం వివిధ రాజకీయ పార్టీల నాయకులు యువకులు మహిళలు మరియు ఉద్యోగ సంఘాల నాయకులు కలిసి చర్చించి, భవిష్యత్తు కార్యాచరణ పై ఒక ముసాయిదాను తయారు చేయడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి నాయకులు రామిశెట్టి రాజశేఖర్ మాటాడుతూ ఈ విషయమై స్థానిక శాసనసభ్యులు మరియు పార్లమెంటు సభ్యులును కలిసి చర్చించి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. టిడిపి నాయకులు మేళం. వెంకటకృష్ణ యాదవ్ మాట్లాడుతు కార్వేటినగరం మండలాన్ని తిరుపతి జిల్లాలో కలపాలనే విషయాన్ని స్థానిక తహశీల్దార్ , నగరి మరియు తిరుపతి చిత్తూరు జిల్లాల కలెక్టర్ల ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకువెళతామన్నారు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గౌతమ్ రాజు మాట్లాడుతూ కార్వేటినగరం మండలాన్ని తిరుపతి జిల్లాలో కలపడానికి మండలంలోని యువత, మహిళలు మరియు ఉద్యోగ సంఘాల నాయకులు కలిసిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు జగన్నాథం గ్రామ పెద్దలు, ఉపాధ్యాయు సంఘ నాయకులు పాల్గొన్నారు.